ప్రజాశక్తి

ఆదివారం 3 ఆగస్టు 2025

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

వార్త 4లో..

మల్కాపురం విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద జరిగిన ధర్నాలో మాట్లాడుతున్న జగ్గునాయుడు

స్మార్ట్ మీటర్లపై నిరసనల హోరు

వార్త 7లో..

మాకవరపాలెంలో రైతులకు అన్నదాత సుఖీభవ చెక్కును అందజేస్తున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు

అన్నదాత సుఖీభవతో రైతులకు ఆసరా

స్థాయీ సంఘం బరిలో 20 మంది

ప్రజాశక్తి -ఎంవిపి.కాలనీ : జివిఎంసి స్థాయీ సంఘం ఎన్నికల బరిలో తుదకు 20 మంది అభ్యర్థులు నిలిచారు. గడువులోగా 21 నామినేషన్లు దాఖలుకాగా శనివారం మధ్యాహ్నానికి కార్పొరేటర్ మహమ్మద్ సాధిక్ తన నామినేషన్‌ను ఉపసంహరించుకున్నారు. ఈ నెల 6న స్థాయీ సంఘం ఎన్నికలు జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించి, అదే రోజున ఫలితాలు ప్రకటిస్తామని కమిషనర్ కేతన్‌గార్గ్ తెలిపారు.

బరిలో ఉన్న అభ్యర్థులు వీరే..

ఇమ్రాన్ మహమ్మద్, ఉరుకుటి రామచంద్రరావు, కరజాడ వెంకట నాగ శశికళ, కోడిగుడ్ల పూర్ణిమ, గేదెల (బంటుమిల్లి) లావణ్య, గంకల కవిత, గుండాపు నాగేశ్వరరావు, దాడి వెంకట రామేశ్వరరావు, నక్కెళ్ల లక్ష్మి, నీలిమ కొణతాల, పల్లా అప్పలకొండ, జె.బిపిన్ కుమార్ జైన్, మాదంశెట్టి చినతల్లి, మొల్లి ముత్యాలు, మొల్లి హేమలత, రాపర్తి త్రివేణి వరప్రసాదరావు, రెయ్యి వెంకటరమణ, రౌతు శ్రీనివాస్, సాడి పద్మావతి (పద్మ రెడ్డి), సేనాపతి వసంత స్థాయీ సంఘం బరిలో ఉన్నారు.

భారీగా గంజాయి పట్టివేత

◆ వేర్వేరు చోట్ల 632 కిలోల స్వాధీనం ◆ ఎనిమిది మంది అరెస్టు

అనకాపల్లి జిల్లాలో వేర్వేరు చోట్ల నిర్వహించిన వరుస దాడుల్లో 632 కిలోల గంజాయి పట్టుబడింది. ఎనిమిది మందిని పోలీసులు అరెస్టు చేశారు. ఆయా కేసుల్లో మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

గంజాయి నిందితులతో కశింకోట పోలీసులు

ప్రజాశక్తి - కశింకోట : మండల కేంద్రంలోని సత్తెమ్మ తల్లి మలుపు వద్ద స్కార్పియోలో అక్రమంగా తరలుతున్న సుమారు రూ.52 లక్షలా 40 వేలు విలువచేసే 262 కిలోల గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. కేసు వివరాలను స్థానిక పోలీస్ స్టేషన్‌లో డిఎస్‌పి ఎం.శ్రావణి మీడియాకు వివరించారు. ఈ కేసులో నలుగురిని అరెస్టు చేశారు. ముగ్గురు పరారీలో ఉన్నారు.

పట్టుబడ్డ వారిలో అల్లూరి జిల్లా నిట్టిపుట్ట గ్రామానికి చెందిన అనుగూరి కొండబాబు, బొడ్డిగొంది

మిగతా 2లో..

అరుణాంజలి

మా జీవితాల్లోకి న్యాయం, సమానత్వం అనే భావనలు నాటిన వ్యక్తి...
ఆదర్శ వివాహంతో మాకు మానవతా మార్గం చూపించిన నాయకుడు...
ఇప్పుడు మా నుండి శారీరకంగా దూరమైనా, ఆయన ఆలోచనలు, ఆశయాలు ప్రతి అడుగులో మార్గదర్శకంగా ఉంటాయి.
పోరాటంలో మాకు నిత్య స్ఫూర్తిగా నిలిచిన ఆదర్శవాదికి
హృదయపూర్వక అరుణాంజలి...

శ్రీ ముల్లంగి వెంకటరమణా రెడ్డి గారు

బి.తిరుపతిరావు - బి.రమణి,
వి.ఆర్.సిహెచ్.ప్రసాద్-వి.ప్రభావతి,
జి.సుబ్బారావు

శ్రద్ధాంజలి

కీ॥శే॥ శ్రీమతి దండు రాధాబాయ్ గారు
Girijan Cooperative Corporation, Jr. Manager (RTD)
జాతీయ బాక్సింగ్ రిఫరీ
జననం : 08-04-1955 మరణం : 25-07-2025

మంచి హృదయం.. అభ్యుదయమైన ఆశయాలు..
ఆచారాలు సామాజిక న్యాయం కోసం పని చేసిన మీరు... మహిళా ఉద్యమాల్లో, కళలలో, క్రీడలలో అంకితభావంతో సేవలందించిన మీరు.. జీవితాంతం పరోపకారమే ధ్యేయంగా నిలిచారు. మరణానంతరం కూడా నేత్రదానం ద్వారా అంధకారంలో ఉన్నవారికి వెలుగు చూపారు.
మీ సేవామార్గం, ఆదర్శాలు.. మాకు మార్గదర్శకాలు. మీ జ్ఞాపకార్థం సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడోత్సవాలు ప్రతీ ఏటా నిర్వహిస్తాం.
ఇవే మా హృదయపూర్వక శ్రద్ధాంజలి..
ఎప్పటికీ మిమ్మల్ని మరువలేము.

భర్త : దండు నాగేశ్వరరావు

కొడుకులు - కోడళ్ళు
కిరణ్‌సాగర్ - హైమా కనకమహాలక్ష్మి
కిషోర్ సాగర్ - అనురాధ
కళ్యాణ్ సాగర్ - తనూజ
కుమార్తె : శిరీషదేవి, అల్లుడు : అల్లిబోయిన నంద కిషోర్
మనవళ్లు : కౌశిక్, కౌశిల్, లిఖిత్ నంద, కియాన్
మనమరాళ్లు ధనిష్క, సహస్ర, కనిష్క మరియు కుటుంబసభ్యులు

ఎం.ఎం.బి.సి.బాక్సింగ్ క్లబ్
శిరీషా కల్చరల్ ఆర్ట్స్
వైజాగ్ బాక్సింగ్ ఫ్యామిలీ
బాక్సింగ్ రింగ్ ఆఫీసియల్స్ అసోసియేషన్
SAIL రిటైర్ ఎంప్లాయిస్
జీసీసీ పెన్షనర్లు, గురజాడ సాంస్కృతిక వేదిక
రాధా రెసిడెన్సీ, కొమ్మాది,
బీచ్ వాకర్స్ అసోసియేషన్
వెంకటేష్ (కొరియోగ్రాఫర్),
ధనలక్ష్మి, నర్సపూర్

పెద్దకర్మ : తేది 03-08-2025 (ఆదివారం) మధ్యాహ్నం 12.30 గం॥లకు భోజనం)
స్థలం : ఆర్.కె.ఫంక్షన్‌హాల్, మోర్ సూపర్ మార్కెట్ ప్రక్కన, కోటక్ సేల్సియన్ స్కూల్ ఎదురుగా, చినవాల్తేర్, విశాఖపట్నం.

సంస్మరణ సభ

కీ॥శే॥ శ్రీమతి వేజెళ్ల లక్ష్మీ నరసమ్మ గారు
జననం : 1922 సం॥ మరణం : 21-07-2025

కరిగే కాలంతో జ్ఞాపకం మీరు. కదిలే ఆలోచనలలో చెరగని కృతిమీరు.
మా ఉన్నతికి అహర్నిశలు శ్రమించి మా అందరికి మార్గదర్శకులయిన మీరు
మా నుండి దూరమైనందుకు మిక్కిలి చింతిస్తూ...
మీ జ్ఞాపకాలతో ముందుకు సాగుతూ...

సంస్మరణ సభ : తేది.03-08-2025 (ఆదివారం)
సమయం : ఉదయం 10.30 గం॥లకు,
స్థలం : మా స్వగృహమునందు విజయరామ రెసిడెన్సీ, ఎ-బ్లాక్, ఇందిరానగర్, ఓల్డ్ డెయిరీఫారం, విశాఖ.

ఇట్లు : కుటుంబ సభ్యులు-బంధుమిత్రులు
94404 42250, 9492821662, 9703686869

సంస్మరణ సభ

శ్రీ ముల్లంగి వెంకటరమణా రెడ్డి గారు

కొన్న కొన్ని వేల పుస్తకాలను అనేక గ్రంథాలయాలకు, సాహితీ మిత్రులకు, కానుకగా ఇచ్చిన అక్షర ప్రేమికునికి నిత్య చదువరికి
అక్షరాంజలి....

తేది : 03-08-2025 ఆదివారం, సమయం : ఉ॥10 గ॥లకు
వేదిక : విశాఖ పౌర గ్రంథాలయం,
బి.వి.కె, కాలేజి ఎదురుగా, ద్వారకానగర్, విశాఖపట్నం

ఇట్లు : కుటుంబ సభ్యులు మరియు సాహితీ మిత్రులు

మొదటి పేజీ తరువాయి..

భారీగా గంజాయి పట్టివేత

గ్రామానికి చెందిన అనుగూరి సోమేష్ కుమార్, అనకాపల్లి జిల్లా పైడంపేట గ్రామానికి చెందిన సిరికి రాఘవ, బండారు గణేష్ ఉన్నారు. వీరు గంజాయిని ఒడిశా నుంచి తమిళనాడుకు తరలిస్తున్నారు. నిందితుల నుంచి స్కార్పియో వాహనం, టివిఎస్ స్కూటీ, నాలుగు సెల్ ఫోన్లు, రూ.3200 నగదు స్వాధీనం చేసుకున్నారు. విలేకరుల సమావేశంలో సిఐ స్వామి నాయుడు, ఎస్ఐలు లక్ష్మణరావు, మనోజ్ కుమార్ పాల్గొన్నారు.

కోటవురట్ల : మాకవరపాలెం మండల పరిసర ప్రాంతాల్లో 370 కిలోల గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. నలుగురిని అరెస్టు చేశారు. కేసు వివరాలను డిఎస్‌పి శ్రీనివాసరావు వెల్లడించారు. రెండు కార్లు, ఒక స్కూటీతో తరలుతున్న గంజాయిని స్వాధీనం చేసుకున్నామని, దీని విలువ రూ.1.20 కోట్లు ఉంటుందని అన్నారు. అల్లూరి జిల్లా చింతపల్లి ప్రాంతం నుంచి రోలుగుంట మీదుగా మాకవరపాలెం వైపు గంజాయిని తరలిస్తుండగా పట్టుకున్నామన్నారు. నిందితులు నర్సీపట్నం, రోలుగుంట మండలాలకు చెందిన వారని తెలిపారు. కార్యక్రమంలో రూరల్ సిఐ రేవతమ్మ, ఎస్ఐ దామోదర్ నాయుడు పాల్గొన్నారు.

బేకరీలో తనిఖీలు నిర్వహిస్తున్న ఫుడ్ సేఫ్టీ అధికారులు

35 స్వీట్స్, బేకరీ షాపులపై కేసులు

- విశాఖ నగరంలో ఫుడ్ సేఫ్టీ అధికారుల ముమ్మర దాడులు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : విశాఖ నగరంలో ఫుడ్ సేఫ్టీ అధికారులు ముమ్మరంగా దాడులు చేస్తున్నారు. శుక్రవారం హోటళ్లు, రెస్టారెంట్లలో తనిఖీలు చేయగా శనివారం స్వీట్స్, బేకరీ షాపులపై దాడులు నిర్వహించారు. మొత్తం 40 బృందాలుగా ఏర్పడి గాజువాక, భీమిలి, విశాఖ సిటీ, తగరపువలస తదితర ప్రాంతాల్లో ఏకకాలంలో తనిఖీలు చేపట్టారు. నాణ్యత లోపించిన 40 స్వీట్స్, బేకరీ షాపులపై తనిఖీలు నిర్వహించి 39 రకాల ఆహార పదార్థాల నమూనాలను సేకరించి విజయవాడలోని స్టేట్ ఫుడ్ లేబొరేటరీకి పంపించారు. 35 స్వీట్స్, బేకరీ షాపులపై కేసులు నమోదు చేసినట్టు జాయింట్ ఫుడ్ కంట్రోలర్ ఎన్.పూర్ణచంద్రరావు మీడియాకు తెలిపారు. ఈ దాడులు కొనసాగుతాయని స్పష్టం చేశారు.

ఆటో మ్యూటేషన్ పరిశీలన

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు కల్పించిన ఆటో మ్యూటేషన్ ప్రక్రియలో ఎటువంటి లోపాలు లేకుండా సజావుగా జరపాలని రిజిస్ట్రేషన్ శాఖ అధికారులకు జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. శనివారం ఆయన రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ డిఐజి జి.బాలకృష్ణ, జివిఎంసి డిప్యూటీ కమిషనర్ ఎస్.శ్రీనివాసరావు, నాలుగో జోనల్ కమిషనర్ ఎం.మల్లయ్యనాయుడుతో కలసి పాత సూపర్ బజార్ ప్రాంగణంలోనున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని సందర్శించి స్వయంగా ఆటో మ్యూటేషన్ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం సబ్ రిజిస్టర్ కార్యాలయానికి వచ్చిన వారితో కమిషనర్ మాట్లాడుతూ వేటికి సంబంధించి రిజిస్టేషన్లు చేయించుకుంటున్నారని అడిగి తెలుసుకున్నారు. పలు సూచనలు చేశారు.

ఫోన్‌లను 4న సిడిపిఒలకు ఇచ్చేస్తాం

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు పనిచేయని అంగన్వాడీల ఫోన్లను ఈ నెల 4న సిడిపిఒలకు అందజేస్తామని ఆ సంఘం జిల్లా నేతలు తెలిపారు. ఈ మేరకు వారు శనివారం పీడీని కలిసి వినతి పత్రం అందజేశారు. ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయాలని, యాప్‌ల పని భారం తగ్గించాలని, నెట్ స్పీడ్‌గా వచ్చే సెల్‌ఫోన్లు ఇవ్వాలని, పని ఒత్తిడిని తగ్గించాలని, వేతనాలు పెంచాలని, గ్రాడ్యుటీ చట్ట ప్రకారం ఇవ్వాలని తదితర డిమాండ్లతో రాష్ట్ర ప్రభుత్వానికి పలుమార్లు విజ్ఞప్తి చేసినా ఫలితం లేని కారణంగా ఫోన్లను వెనక్కి ఇచ్చేయాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా గౌరవ అధ్యక్షురాలు పి.మణి, నాయకులు కె.వెంకటలక్ష్మి, కోశాధికారి కె.పద్మావతి, అర్బన్ ప్రాజెక్ట్ నాయకులు శోభారాణి, తులసి, ఈశ్వరమ్మ, ఇందిర, రమణమ్మ, లక్ష్మి పాల్గొన్నారు.

వినతిపత్రమిస్తున్న అంగన్‌వాడీలు

'ఉక్కు'ను ముంచేసేది.. మంచి ప్రభుత్వమా ?

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

'మంచి ప్రభుత్వం ఎప్పుడూ విధానమైనా, చట్టమైనా విస్తారమైన ప్రజాభిప్రాయానికి విలువ నిస్తుంది' - అని హెచ్ఆర్ హావీస్ అనే సామాజిక వేత్త నాడు చెప్పాడు. తమదీ మంచి ప్రభుత్వం అంటూ చంద్రబాబు నేతృత్వంలోని 'కూటమి' ప్రభుత్వం డాంబికాలు పలుకుతోంది. ఈ క్రమంలో 'విశాఖ ఉక్కు'ను ముంచేసే విధానాన్ని సమర్థిస్తూ వస్తోంది. స్టీల్‌ప్లాంట్‌కు సంబంధించి 100 శాతం వ్యూహాత్మక అమ్మకం లేదా ప్రైవేటీకరణ చేస్తామన్న నాలుగున్నరేళ్ల క్రితం మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికే కేంద్రం కట్టుబడి ఉందన్నది శుక్రవారం కేంద్ర ఉక్కు సహాయ మంత్రి శ్రీనివాస వర్మ మాటలతో తేలిపోయింది. స్టీల్‌ప్లాంట్‌లోని అనేక విభాగాల్లో రెగ్యులర్ ఉద్యోగులను విఆర్ఎస్ పేరుతో ఇంటికి పంపడం, కాంట్రాక్టు ఉద్యోగులపై వేటు వేయడం, పలు డిపార్టుమెంట్లలో కాంట్రాక్టీకరణను పెద్ద ఎత్తున యాజమాన్యం చేపట్టడం క్రమంగా పెరుగుతున్నాయి. వీటిని రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం నిలువరించడం లేదు. గత ఎన్నికల్లో కూటమి పార్టీలకు పట్టం కట్టిన ఈ ప్రాంత ప్రజలు టిడిపి అధికారంలోకి వస్తే ప్రైవేటీకరణ ఆగుతుందని ఆశించారు. కానీ బాబు నేతృత్వంలోని ప్రభుత్వం ప్రైవేటీకరణ చర్యలకు మరింత వత్తాసు పలుకుతోంది.

ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టి..

ఆంధ్రుల ఆత్మగౌరవానికి 'బ్రాండ్ ఇమేజ్' అయిన విశాఖ స్టీల్‌ప్లాంట్ విషయంలో కేంద్రంలోని బిజెపి పార్టీతో జత అయ్యి 'కూటమి' కట్టిన తెలుగుదేశం, జనసేన పార్టీలు విశాఖ ప్రజలకు తీవ్రద్రోహం తలపెడుతున్నాయి. 2024 ఎన్నికలకు ముందు, ఎన్నికల సందర్భంగా విశాఖ ఉక్కు కార్మికులకు, ఈ ప్రాంత ప్రజలకు

ఇచ్చిన హామీని మరిచాయి. స్టీల్‌ప్లాంట్‌ను ప్రభుత్వ రంగంలో ఉంచేందుకు కృషి చేస్తామని, గెలిచాక అదే మొదటి అజెండా అంటూ నాడు నమ్మబలికి నేడు మోసగించారు. నేటికీ ఉక్కును పరిరక్షించాలన్న డిమాండ్ రాష్ట్ర మంతటా మార్మోగుతూనే ఉంది. కానీ కూటమి ఏడాది పాలనలో ఉక్కుపై చంద్రబాబు మౌనం దాల్చుతూ కేంద్ర మోడీ సర్కారు అడుగులకు మడుగులు ఒత్తుతూ వస్తున్నారు. ప్రైవేట్ కార్పొరేట్ సంస్థల తరపున హస్తినకు వెళ్లి సొంత గనులు, అనుమతుల కోసం చంద్రబాబు పైరవీలు చేస్తూ ఆర్సెలార్ మిట్టల్‌కు భజన చేయడం తప్ప ఈ కాలంలో చేసిందేమీ లేదు. టిడిపి సంగతి ఎలాగున్నా తాను మాత్రం స్టీల్‌ప్లాంట్‌ను రక్షించి తీరుతానంటూ ప్రగల్భాలు పలికిన జనసేన అధినేత పవన్ కల్యాణ్ అసలు ఉక్కు ఫ్యాక్టరీ ఒకటి ఇక్కడ ఉందన్న సంగతినే మరిచినట్టు నటిస్తున్నారు.

దిగజారుతున్న ఉక్కు కార్మికుల జీవనం

ప్లాంట్‌లో కార్మికులకు రెగ్యులర్‌గా జీతాలను అందించే పరిస్థితి లేదు. ఏడాది కాలంగా పూర్తి నెల జీతం ఏనాడూ కార్మికులు అందుకోలేదంటే ఆశ్చర్యం కలగక మానదు. వారి ఆర్థిక పరిస్థితిని కావాలనే దిగజార్చే చర్యలకు యాజమాన్యం, కేంద్రం దిగాయి. వారిని చంద్రబాబుగానీ, విశాఖ ఎంపీ శ్రీభరత్‌గానీ, స్థానిక గాజువాక ఎంఎల్ఎ, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుగానీ పట్టించుకున్న దాఖలాల్లేవు. వారు బుకాయింపు ప్రదర్శిస్తూ పబ్బం గడుపుకోవడం అలవాటుగా మార్చుకున్నారు. సమస్య పరిష్కారానికి రాజకీయ పార్టీలే ముందుకు రాకపోతే తమ భవిష్యత్తు ఏమిటనే ఆందోళనలో కార్మికులు, ఉక్కు నిర్వాసితులు ఉన్నారు. ఇప్పుడు కూటమి నేతలను చెప్పమనండి వారిది ముంచే ప్రభుత్వమా? మంచి ప్రభుత్వమా?!

పబ్లిక్ నర్సింగ్ హోమ్ కియోస్క్ ప్రారంభం

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : తల్లి పాల వారోత్సవాలు సందర్భంగా లేడీస్ సర్కిల్ ఇండియా, ఆయుష్మాన్ ప్రాజెక్టు క్రింద కెజిహెచ్ గైనిక్ విభాగం నందు శనివారం తల్లి, నవజాత శిశువులకు ప్రాథమిక నర్సింగ్, ప్రసవానంతర సంరక్షణ కోసం పబ్లిక్ నర్సింగ్ హోమ్ కియోస్క్‌ను కెజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లేడీస్ సర్కిల్ ఇండియా చైర్ పర్సన్ జయశ్రీ హిరావత్, డాక్టర్ దీపతో పాటు కెజిహెచ్ డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ డి.రాధాకృష్ణన్, సిఎస్ఆర్ఎంఒ డాక్టర్ యు.శ్రీహరి, అడ్మినిస్ట్రేటర్ బివి.రమణ, గైనిక్ విభాగాధిపతి డాక్టర్ జి.సౌమిని, నర్సింగ్ సూపరింటెండెంట్ పద్మావతి, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

అవినీతి సొమ్ము దాచుకోవడానికే బాబు సింగపూర్ పర్యటన

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : అవినీతి సొమ్మును దాచుకునేందుకే సిఎం చంద్రబాబు, ఆయన తనయుడు లోకేష్ సింగపూర్‌లో పర్యటించారని మాజీ మంత్రి, వైసిపి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు గుడివాడ అమర్‌నాథ్ ఆరోపించారు. విశాఖలోని పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో శనివారం మాట్లాడుతూ తమ అసమర్థతను కప్పిపుచ్చుకునేందుకు కంపెనీలు ఎపికి రాకుండా వైసిపి ఈ మెయిల్స్ రాస్తోందంటూ మంత్రి లోకేష్ మీడియా ముందు కట్టుకథలు చెప్పారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అబద్ధాలు చెప్పడం, కుట్రలు, కుతంత్రాలు చేయడంలో తండ్రీకొడుకులు ఒకర్ని మించి ఇంకొకరు పోటీ పడుతున్నారని ఎద్దేవా చేశారు. స్టీల్‌ప్లాంట్ విషయంలో కూటమి అసలు నైజం బయటపడిందన్నారు.

IN THE HONOURABLE COURT OF THE XII ADDL. DISTRICT JUDGE COURT AT VISAKHAPAINAM
I.A. 464/2024 O.S. 648/2015

Between:
Visakhapatnam Metropolitan Region Development Authority (formerly VUDA) Rep. by its Estate Officer, Visakhapatnam . . . Petitioner/Plaintiff
And:
Mediboina Seethamma and others . . . Respondents/Defendants
Akurathi Raja Rajeswari
Ande Anu Radha
Thatiparthi Satyanarayana
Akurathi Padmavathi
. . .Respondents 11 To 14/PROPOSED Defendants 11 to 14

NOTICE

To
Respondent No.11
Akurathi Raja Rajeswari, W/o Gaga Raju (Married daughter) R/at D.No.10-27-7/20, Flat No. 401. Satya Sai Enclave, Waltair Uplands, Visakhapatnam.
Respondent No. 12 :
Ande Anu Radha, W/o Babu Rao (Married Daughter) R/at D.No.10-27-7/20 Flat No.401 Satya Sai Enclave, Waltair Uplands, Visakhapatnam.
Respondent No.14:
Akurathi Padma Vathi.. W/o Samba Siva Rao (Married Daughter) R/a! D.No.10-27-7/20, Flat No. 401, Satya Sai Enclave, Waltair Uplands, Visakhapatnam.

Please take notice that the above named petitioner/plaintiff filed a LR Petition, Abatement Petition along with section 5 of Limitation Petition in the above matter to add the Legal Heirs of the deceased Thatiparthi Narayanamma i.e., 2nd defendant in the above suit. The respondents 11 to 14 are the Legal Heirs of the deceased 2nd defendant, on that the Honourable court was pleased to order notice to Respondent 11, Respondent-12 and Respondent- 14 in the above matter by way of paper publication and the same is posted to 13-08-2025 for appearance of the respondents 11,12 and 14.

Therefore you are hereby attend before the above mentioned Honorable court at Visakhapatnam on **13-08-2025 at 10.30 a.m** personally or through your counsel, failing which the matter will be heard and determined in your absence ex-parte as per law.

JANNELA SRINIVASA RAO
ADVOCATE Sector-8, M.V.P. Colony, VISAKHAPATNAM-17 9848561176

IN THE HONOURABLE COURT OF THE XII ADDL. DISTRICT JUDGE COURT AT VISAKHAPAINAM
I.A. 465/2024 O.S. 648/2015

Between:
Visakhapatnam Metropolitan Region Development Authority (formerly VUDA) Rep. by its Estate Officer, Visakhapatnam . . . Petitioner/Plaintiff
And:
Mediboina Seethamma and others . . . Respondents/Defendants
Akurathi Raja Rajeswari
Ande Anu Radha
Thatiparthi Satyanarayana
Akurathi Padmavathi
. . .Respondents 11 To 14/PROPOSED Defendants 11 to 14

NOTICE

To
Respondent No.11
Akurathi Raja Rajeswari, W/o Gaga Raju (Married daughter) R/at D.No.10-27-7/20, Flat No. 401. Satya Sai Enclave, Waltair Uplands, Visakhapatnam.
Respondent No. 12 :
Ande Anu Radha, W/o Babu Rao (Married Daughter) R/at D.No.10-27-7/20 Flat No.401 Satya Sai Enclave, Waltair Uplands, Visakhapatnam.
Respondent No.14:
Akurathi Padma Vathi.. W/o Samba Siva Rao (Married Daughter) R/a! D.No.10-27-7/20, Flat No. 401, Satya Sai Enclave, Waltair Uplands, Visakhapatnam.

Please take notice that the above named petitioner/plaintiff filed a LR Petition, Abatement Petition along with section 5 of Limitation Petition in the above matter to add the Legal Heirs of the deceased Thatiparthi Narayanamma i.e., 2nd defendant in the above suit. The respondents 11 to 14 are the Legal Heirs of the deceased 2nd defendant, on that the Honourable court was pleased to order notice to Respondent 11, Respondent-12 and Respondent- 14 in the above matter by way of paper publication and the same is posted to 13-08-2025 for appearance of the respondents 11,12 and 14.

Therefore you are hereby attend before the above mentioned Honorable court at Visakhapatnam on **13-08-2025 at 10.30 a.m** personally or through your counsel, failing which the matter will be heard and determined in your absence ex-parte as per law.

JANNELA SRINIVASA RAO
ADVOCATE Sector-8, M.V.P. Colony, VISAKHAPATNAM-17 9848561176

IN THE HONOURABLE COURT OF THE XII ADDL. DISTRICT JUDGE COURT AT VISAKHAPAINAM
I.A. 466/2024 O.S. 648/2015

Between:
Visakhapatnam Metropolitan Region Development Authority (formerly VUDA) Rep. by its Estate Officer, Visakhapatnam . . . Petitioner/Plaintiff
And:
Mediboina Seethamma and others . . . Respondents/Defendants
Akurathi Raja Rajeswari
Ande Anu Radha
Thatiparthi Satyanarayana
Akurathi Padmavathi
. . .Respondents 11 To 14/PROPOSED Defendants 11 to 14

NOTICE

To
Respondent No.11
Akurathi Raja Rajeswari, W/o Gaga Raju (Married daughter) R/at D.No.10-27-7/20, Flat No. 401. Satya Sai Enclave, Waltair Uplands, Visakhapatnam.
Respondent No. 12 :
Ande Anu Radha, W/o Babu Rao (Married Daughter) R/at D.No.10-27-7/20 Flat No.401 Satya Sai Enclave, Waltair Uplands, Visakhapatnam.
Respondent No.14:
Akurathi Padma Vathi.. W/o Samba Siva Rao (Married Daughter) R/a! D.No.10-27-7/20, Flat No. 401, Satya Sai Enclave, Waltair Uplands, Visakhapatnam.

Please take notice that the above named petitioner/plaintiff filed a LR Petition, Abatement Petition along with section 5 of Limitation Petition in the above matter to add the Legal Heirs of the deceased Thatiparthi Narayanamma i.e., 2nd defendant in the above suit. The respondents 11 to 14 are the Legal Heirs of the deceased 2nd defendant, on that the Honourable court was pleased to order notice to Respondent 11, Respondent-12 and Respondent- 14 in the above matter by way of paper publication and the same is posted to 13-08-2025 for appearance of the respondents 11,12 and 14.

Therefore you are hereby attend before the above mentioned Honorable court at Visakhapatnam on **13-08-2025 at 10.30 a.m** personally or through your counsel, failing which the matter will be heard and determined in your absence ex-parte as per law.

JANNELA SRINIVASA RAO
ADVOCATE Sector-8, M.V.P. Colony, VISAKHAPATNAM-17 9848561176

BY COURT ORDER
మహారాజశ్రీ చీరాల సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
OP NO: 56/24

Between
తిరువీధుల హైందవి అలియాస్ సింహాద్రి హైందవి ..... పిటిషనర్
W/o T.V. అజయ్ కుమార్
D/o సింహాద్రి వెంకటనారాయణ
హిందూ, వయస్సు 32 సంవత్సరములు
పంచాయతీ సెక్రెటరీ Door No :12-11-36
ముత్యాలపేట, పేరాల పోస్ట్, చీరాల మండలం
And
తిరువీధుల అజయ్ కుమార్
S/o late రాధాకృష్ణమూర్తి హిందూ వయసు
34 సంవత్సరాలు ఎంప్లాయ్
R/O door No :21-364
బురుజుపెట్ టౌన్,కొత్త రోడ్డు, విశాఖపట్నం సిటీ ....రెస్పాండెంట్

టు :- తిరువీధు అజయ్ కుమార్
S/o late రాధాకృష్ణమూర్తి హిందూ
వయసు 34 సంవత్సరాలు ఎంప్లాయ్
R/O door No :21-364 బురుజుపెట్ టౌన్,
కొత్త రోడ్డు, విశాఖపట్నం

పై నంబరు పీటీషనరు మీపై డైవర్స్ ఓ.పి.ని దాఖలు చేయగా రెస్పాండెంట్ అయిన మీకు కోర్టు నుండి ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ అడ్వకేట్ కమిషనర్‌గారు కూడా నోటీసులు తీసుకొని వచ్చిననూ జారీకానందున పైనంబరు ఓ.పిలో మీరు హాజరగుటకుది.14-08-2025కివాయిదా వేసినారు. కావున సదరు తేదీన ఉదయం గం.లకు 10-30 ని.లకు మీరు స్వయంగా గాని మీతరుపు అడ్వకేట్ తరపు ద్వారా గాని పైన తెలిపిన కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపు కొనని యెడల పై నంబరు O.Pని మీ పరోక్షమందు విమర్శచేసి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

చీరాల
తేదీ : 02-08-2025 ఇట్లు

కొణికి శేషగిరి రావు
పర్నం హేమలత
D.ఝాన్సీ
పిటీషనర్ తరపు అడ్వకేట్స్, చీరాల
Cell No: 9440707914

గాంధీనగర్‌లో షాపుల తొలగింపు

అడ్డుకున్న దుకాణదారులు

తొలగింపులను అడ్డుకుంటున్న దుకాణ యజమానులు

ప్రజాశక్తి -గాజువాక : జివిఎంసి 76వ వార్డు పరిధి గాంధీనగర్‌లోని దుకాణాలను జివిఎంసి జోన్ అధికారులు శనివారం తొలగింపు చేపట్టారు. జెసిబి సహాయంతో షాపులను తొలగిస్తుండగా దుకాణ యజమానులు పెద్ద ఎత్తున చేరుకొని జెసిబిగా అడ్డం పడ్డారు. 30 సంవత్సరాలగా చిన్న వ్యాపారులు చేసుకుంటూ జీవిస్తున్నామని, ఇప్పుడు షాపులు తొలగిస్తే తమ బతుకులు ఎలా వెళ్లదీయాలని అధికారులను నిలదీశారు. దీంతో కాసేపు ఉద్రిక్తత చోటుచేసుకుంది. అయినా జెసిబి సహాయంతో 15 షాపుల వరకు అధికారులు తొలగించారు. వారందరూ రోడ్డు మీదకు వచ్చి ధర్నా చేశారు. స్థానిక తెలుగుదేశం కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు తమ షాపులను తొలగిస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు చెప్పినా అధికారులు మాట వినడం లేదని, స్థానిక కార్పొరేట్ గంధం శ్రీనివాసరావు చెబితే తొలగించకుండా వెళ్లిపోతామని అధికారులు తమతో చెప్పారని దుకాణ యజమానులు మీడియా ముందు వాపోయారు. గంధం శ్రీనివాసరావు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు గెలుపునకు తామంతా కృషి చేస్తే తమకు బహుమతి ఇలా ఇస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. 11 గంటలకు న్యూపోర్టు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కామేశ్వరరావు ఘటనా స్థలానికి చేరుకొని జెసిబిలను అక్కడి నుంచి తరలించడంతో వివాదం సద్దుమణిగింది.

డాక్టర్ సందీప్‌కు అభినందనలు

ప్రజాశక్తి - ఆనందపురం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి కార్యదర్శిగా నియమితులైన భీమిలి నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి డాక్టర్ సందీప్ పంచకర్లకు అభినందనలు తెలుపుతూ ఆనందపురం రూరల్ పార్టీ కార్యాలయంలో శనివారం అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మాట్లాడుతూ, పంచకర్ల సందీప్ పదేళ్లుగా పార్టీ కోసం నిబద్ధతతో పనిచేశారని తెలిపారు. ఈ నియామకం ఆయన కష్టానికి లభించిన గుర్తింపుగా భావించాలన్నారు. జనసేన పార్టీలో కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకూ ప్రత్యేక స్థానం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు శ్రీనుబాబు, కృష్ణయ్య, తమ్మిన అప్పలరాజు, కోరుకొండ మూర్తి, బాలు, శివకృష్ణ, రామలక్ష్మి, ప్రశాంత్, నర్సింగరావు, సురేష్ రాజు, నాని తదితరులు పాల్గొన్నారు.

మధురవాడ : పంచకర్ల సందీప్‌ను సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అభినందించారు. ఎంవిపి.కాలనీలోని గంటా శ్రీనివాసరావు నివాసంలో వారిని శనివారం సందీప్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సందీప్‌కు వారు శుభాకాంక్షలు తెలియజేశారు. సందీప్‌కు పదవి ఇవ్వడం ద్వారా కష్టపడి పనిచేసే నాయకులకు తగిన గుర్తింపు ఇచ్చినట్టయిందని పేర్కొన్నారు. భీమిలి మార్కెటింగ్ కమిటీ అధ్యక్షుడు కురుమిన రామస్వామి నాయుడు, 8వ వార్డు జనసేన అధ్యక్షుడు శాఖారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సందీప్‌కు అభినందిస్తున్న మంత్రి డోలా, ఎమ్మెల్యే గంటా

సోదర భావానికి చిహ్నం రాఖీ

విత్తనాలతో చేసిన రాఖీలు

ప్రజాశక్తి -గాజువాక : మనుషుల మధ్య సోదర భావానికి రాఖీ చిహ్నం అని భాస్కర్ విద్యానికేతన్ స్కూల్ డైరెక్టర్ పాలవలస భాస్కరరావు అన్నారు. జివిఎంసి 70వ వార్డు పరిధి భాస్కర్ విద్యానికేతన్ పాఠశాలలో విత్తనాలతో రాఖీలు తయారుచేయు పోటీలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ పాలవలస భాస్కరరావు మాట్లాడుతూ, రక్షా బంధన్ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. కుటుంబం, సమాజంలోని వ్యక్తులందరూ కలిసిమెలిసి ఉంటూ పరస్పర సహాయ సహకారాలతో జీవించాలని రాఖీ పండగ ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ప్రకృతిని కలుషితం చేసే ప్లాస్టిక్ పదార్థాలతో తయారుచేసిన రాఖీలు కాకుండా విత్తనాలతో సులువుగా తయారు చేసుకోవచ్చని తెలియజేయడంతో పాటు విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించడం కోసం ఈ పోటీలు నిర్వహించినట్లు చెప్పారు. ఈ పోటీలలో 7, 8, 9 తరగతుల విద్యార్థులు పాల్గొని విత్తనాలు, పప్పు దినుశులతో రాఖీలను తయారు చేశారు. ఈ రాఖీలనే రక్షా బంధన్‌కు వాడాలని, తర్వాత ఈ విత్తనాలను ఇంటి పరిసర ప్రాంతాల్లో నాటి పర్యావరణ పరిరక్షణకు తోడ్పాలని సూచించారు. బాగా తయారుచేసిన వారికి బహుమతులను కరస్పాండెంట్ పి.రమాదేవి ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, సిబ్బంది శిరీష, సునీత తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల ధరల నియంత్రణకు సహకరించాలి

ప్రజాశక్తి-సీతమ్మధార : నగరంలోని రైతుబజార్లలో కూరగాయల ధరల నియంత్రణకు సహకరించాలని వైష్ణవి న్యూ హోల్ సేల్ వర్తక సంఘాన్ని జిల్లా మార్కెటింగ్ శాఖ ఉప సంచాలకులు శ్రీనివాస్‌కిరణ్ కోరారు. ఈ విషయమై నగరంలోని అన్ని రైతు బజార్ల ఎస్టేట్ అధికారులతోనూ, వైష్ణవి న్యూ హోల్‌సేల్ వర్తక సంఘం ప్రతినిధులతోనూ ఆయన సమావేశం నిర్వహించారు. రానున్న కొన్ని రోజుల పాటు కూరగాయల ధరలు పెరగకుండా స్థిరంగా ఉండేందుకు రైతుబజార్లకు సరిపడా కూరగాయలను సరఫరా చేయాలని కోరారు. దీనికి వర్తక సంఘం ప్రతినిధులు సానుకూలంగా స్పందించినట్టు ఉప సంచాలకులు శ్రీనివాస్ కిరణ్ తెలిపారు.

యోగా ద్వారా ఆరోగ్యం : ముత్తంశెట్టి

ప్రజాశక్తి -తగరపువలస : యోగా ద్వారా ఆరోగ్యం సమకూరుతుందని మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక అవంతి ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం విద్యార్థులు, ఉద్యోగులకు యోగాపై అవగాహన కల్పించారు. బ్రహ్మ కుమారీలు మాధురి, పార్వతి మాట్లాడుతూ, యోగా ద్వారా స్వీయ క్రమశిక్షణ, శారీరక, మానసిక ఆరోగ్యం లభిస్తాయన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ బి.మురళీకృష్ణ, డైరెక్టర్ ఎ.చంద్రశేఖర్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలి

ప్రజాశక్తి -తగరపువలస : జివిఎంసి రెండో వార్డు పరిధి సంగివలస శివాలయం సమీపంలో రోడ్డు నిర్మాణానికి ఆటంకంగా ఉన్న పలు ఆక్రమణలు తొలగించి త్వరగా పనులు పూర్తి చేయాలని జివిఎంసి అధికారులను స్థానిక టిడిపి నాయకులు చోడిపిల్లి సాయి జై శంకర్ కోరారు. స్థానిక ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సుమారు రూ.కోటితో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించినప్పటికీ అవి అర్ధాంతరంగా నిలిచిపోయాయని తెలిపారు. రోడ్డు నిర్మాణానికి ఆటంకంగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని మార్చాలని, ఆక్రమణలు తొలగించాలని సంబంధిత అధికారులను ఆయన కోరారు. ఆక్రమణలు తొలగించకుంటే రోడ్డు నిర్మాణం పూర్తి చేయలేమని కాంట్రాక్టర్ అంటున్నారని, ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణం పూర్తయ్యేలా చూడాలని కోరారు. ఇదే రోడ్డుపై ఎక్కువ సామర్థ్యం గల లారీలు ఇతర వాహనాలు రాక పోకలు సాగించకుండా కఠిన నిబంధనలు అమలు చేయాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి -తగరపువలస : భీమిలి మండలం దాకమర్రి ఇండస్ట్రియల్ ఫీడర్ లైన్ నిర్వహణ పనుల నిమిత్తం ఈ నెల 3వ తేదీన ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎపిఇపిడిసిఎల్ ఆపరేషన్ జోన్- 3 ఇఇ బి.సింహాచలంనాయుడు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రఘు, ఎన్ఎస్ఆర్ఐఎఫ్ కళాశాలలు, చాయిస్, ఎవరెస్ట్ కంపెనీలు, తిరుపతి ప్లే వుడ్, శ్రీకల్ప పరిశ్రమ, కందుకూరి క్రికెట్ స్టేడియం, దాకమర్రి జంక్షన్, వైఎస్ఆర్ కాలనీ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఇందుకు వినియోగదారులు సహకరించాలని కోరారు.

3న యోగాసన పోటీలు

ప్రజాశక్తి -భీమునిపట్నం : విశాఖలోని ఐఐఎం ఇనిస్టిట్యూట్, ఎంవిపి.కాలనీలో ఈ నెల 3వ తేదీన జిల్లా స్థాయి యోగాసన పోటీలు నిర్వహించనున్నట్లు ఎన్‌వైఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అడపాల శంకర రావు, వైకె.ప్రభాకర్, గౌరవ సలహాదారు టిఎస్‌వి.ప్రసాదరావు శనివారం తెలిపారు. ట్రెడిషనల్, ఫార్వర్డ్ బెండింగ్, బ్యాక్ బెండింగ్, ట్విస్ట్, లెగ్ బ్యాలెన్స్, హ్యాండ్ బ్యాలెన్స్ తదితర 10 రకాల యోగాసన పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోటీల్లో పాల్గొన దలచిన వారు వయసు ధ్రువీకరణ, హెల్త్ సర్టిఫికెట్, ఫోటో, మెయిల్ ఐడి, ఫోన్ నెంబర్, సెల్ఫ్ డిక్లరేషన్, ఆధార్ తీసుకు రావాలని సూచించారు. పురుషులకు, మహిళలకు వేర్వేరుగా పోటీలు జరుగుతాయని పేర్కొన్నారు.

ఉర్దూ పాఠశాలలో ఫ్రెండ్‌షిప్ డే

ప్రజాశక్తి-సీతమ్మధార : రోటరీ క్లబ్ వైజాగ్ సురభి ఆధ్వర్యాన తాటిచెట్లపాలెంలోని జివిఎంసి ఉర్దూ పాఠశాలలో ఫ్రెండ్‌షిప్ డే వేడుక నిర్వహించారు. విత్తనాల నుండి మొక్కల వరకు తయారు చేసిన స్నేహ బ్యాండ్లను విద్యార్థులు ఒకొరికొకరు కట్టుకున్నారు. విద్యార్థులకు 100 ఆపిల్ పండ్లను పంపిణీ చేశారు. పాఠశాల ప్రాంగణంలో కొత్త మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, టీచర్లు, రోటరీ క్లబ్ వైజాగ్ సురభి అధ్యక్షులు టి.సత్యశ్రీ లక్ష్మీదేవి, క్లబ్ సభ్యులు డాక్టర్ బాలాజీ సంతోష్, డాక్టర్ అనూష పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-సీతమ్మధార : జివిఎంసి 48, 50 వార్డుల్లో రూ.3 కోట్లతో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. సిసి రోడ్లు, డ్రెయిన్లు, సామాజిక భవనాల కోసం శంకుస్థాపన చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో గంకల కవిత, ప్రసాదు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

షీలానగర్‌లో చోరీ

ప్రజాశక్తి -గాజువాక : షీలానగర్ వెంకటేశ్వర కాలనీలోని ఎస్ఎల్.ఈశ్వర్ విహార అపార్ట్‌మెంట్‌లో శనివారం చోరీ జరిగినట్లు కేసు నమోదైంది. గాజువాక పోలీసుల కథనం ప్రకారం.. ఎయిర్ పోర్టు సిఐఎస్ఎఫ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న నీలిమ గత కొంతకాలంగా ఈ అపార్ట్‌మెంట్‌లో నివాసముంటున్నారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో తాళాలు పగులగొట్టి 8 తులాల బంగారం, 5 తులాల వెండి, రూ.6 వేలు చోరీ చేసినట్లు గాజువాక క్రైమ్ పోలీసులకు నీలిమ ఫిర్యాదుచేశారు. గాజువాక క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఘటనా స్థలంలో డాగ్ స్క్వాడ్‌తో తనిఖీ చేస్తున్నారు.

చోరీ కేసుల్లో ఇద్దరు అరెస్టు

ప్రజాశక్తి-కశింకోట : చోరీ కేసులో ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. డియస్‌పి శ్రావణి, సీఐ స్వామి నాయుడు శనివారం విలేకరులకే కేసు వివరాలు వెల్లడించారు. జార్ఖండ్ రాష్ట్రం గండి జిల్లా బహుదూరి గ్రామానికి చెందిన కేసువ్ పవర్, రాహుల్ పవర్ కుర్చీలు వ్యాపారం చేస్తున్నారు. వీరు ఇద్దరు పాయకరావుపేట మండలం నామవరం గ్రామంలో వుంటున్నారు. ఇద్దరు బావబామ్మర్దిలు. కసింకోట మండలం ఎన్‌జి.పాలెం జాతీయ రహదారిపై లారీ నిలుపదల చేసి పడుకుంటున్న క్లీనర్ నుండి సెల్‌ఫోన్, డబ్బులు వీరిద్దరూ కాజేశారు. ఈ క్రమంలో క్లీనర్‌పై కత్తితో దాడి చేసి పరారయ్యారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు గురువారం రాత్రి నిందితులను అరెస్ట్ చేశారు. విలేకరుల సమావేశంలో యస్ఐలు లక్ష్మణరావు, మనోజ్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వైసిపి బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శిగా శేఖర్

ప్రజాశక్తి - ఆరిలోవ : వైసిపి బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శిగా ఆరిలోవ ప్రాంతంలోని 12వ వార్డుకు చెందిన సీనియర్ నాయకులు చొక్కర శేఖర్ నియమితులయ్యారు. ఈ మేరకు వైసిపి అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి పార్టీ కార్యాలయం నుంచి శనివారం ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా చొక్కర శేఖర్ మాట్లాడుతూ, ఈ బాధ్యత అప్పగించిన జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. వార్డు స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ పదవి వచ్చినందుకు సహకరించిన వైసిపి జిల్లా అధ్యక్షులు కెకె.రాజు, మాజీ ఎంపీ ఎంవివి.సత్యనారాయణ, స్మార్ట్‌సిటీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గన్నమనేని వెంకటేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఫ్యాక్టరీ నిర్మాణం కోసం స్థల పరిశీలన

ప్రజాశక్తి -గోపాలపట్నం : జివిఎంసి 92వ వార్డు పరిధి పద్మనాభనగర్, వెంకటపురంలో ఎంఎస్ఎంఇ ఫ్లాట్‌టెడ్ పరిశ్రమ కోసం ప్రభుత్వ భూమి 1.45 ఎకరాలను ప్రభుత్వ విప్ గణబాబు అధికారులతో కలిసి పరిశీలించారు. స్థల పత్రాన్ని గణబాబు ఆధ్వర్యాన రెవెన్యూ అధికారులు ఎపిఐఐసి అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ, ఎంఎస్ఎంఇ ఫ్లాట్‌టెడ్ పరిశ్రమ ద్వారా కూటమి ప్రభుత్వంలో చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటుచేసి మధ్యతరగతి వారిని వ్యాపారవేత్తలుగా చేస్తున్నట్లు తెలిపారు. ఎంతో మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ పరిశ్రమలు ఉపయోగకరంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో గోపాలపట్నం తహశీల్దార్ రమేష్, 90వ వార్డు కార్పొరేటర్ బొమ్మిడి రమణ, ఎపిఐఐసి జోనర్ మేనేజర్ ఎ.సింహాచలం, కూటమి నాయకులు రమేష్, నరిపిన్ని సత్తిరాజు, నందవరపు సోములు, కంపర ఆనంద్, బొడ్డేటి విజయ్ పాల్గొన్నారు.

ఘనంగా వెంకటరమేష్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-గోపాలపట్నం : జివిఎంసి 89వ వార్డు కార్పొరేటర్ దాడి వెంకటరమేష్ జన్మదిన వేడుకలు ఆయన స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశంపార్టీ నాయకులు కార్యకర్తలు ఏర్పాటుచేసిన భారీ కేక్‌ను కట్‌చేసి జన్మదిన వేడుకులకు శ్రీకారం చుట్టారు. 90వ వార్డు కార్పొరేటర్ బొమ్మిడి రమణ, పిఎసిఎస్ చైర్మన్ బొడ్డేటి విజయ్‌కుమార్, కొత్తపాలెం గౌరీసంఘం పెద్దలు, కృష్ణదేవరాయ కాపు సంఘం పెద్దలు, గ్రామ ప్రజలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

వెంకటరమేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

స్మార్ట్ మీటర్లపై నిరసనల హోరు

ఆరిలోవ హెల్త్ సిటీలో ధర్నా చేస్తున్న ప్రజా సంఘాల నాయకులు

ప్రజాశక్తి-యంత్రాంగం

అదాని స్మార్ట్ మీటర్ల ఏర్పాటును వ్యతిరేకిస్తూ, వామపక్ష, ప్రజాసంఘాల ఆధ్వర్యాన శనివారం పలుచోట్ల నిరసనలు హోరెత్తాయి.

ములగాడ : ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యాన శ్రీహరిపురం, మల్కాపురం విద్యుత్ సబ్‌స్టేషన్ల వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు విశాఖ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.జగ్గునాయుడు మాట్లాడుతూ, అదాని స్మార్ట్ మీటర్లు పెట్టడానికి ఇంటికొస్తే అడ్డుకొని పంపించాలని పిలుపునిచ్చారు. 2019 నుంచి 2024 వరకు కరెంటు బిల్లులు చెల్లిస్తే మళ్లీ అదనపు ఛార్జీగా భారాలు వేయడం దుర్మార్గమన్నారు. ట్రూ ఆఫ్ సర్దుబాటు చార్జీలు వెంటనే రద్దు చేయాలని, పెంచిన కరెంటు ఛార్జీలు రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్లు ఇంటికి పెట్టకుండా అడ్డుకుంటామని స్పష్టంచేశారు. కూటమి నాయకులు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకుండా ప్రజలపై భారాలు వేయడం సరికాదన్నారు. స్మార్ట్ మీటర్లు పెడితే పగులగొట్టండి అని గత ప్రభుత్వంలో చెప్పిన లోకేష్ ఇప్పుడు దాన్ని సమర్థించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ నెల 5వ తేదీన సీతంధారలోని సిఎమ్‌డి ఆఫీసు వద్ద చేపట్టే ధర్నాలో ప్రజలంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఎఐటియుసి నాయకులు కె.సత్యాంజనేయులు, జి.రాంబాబు మాట్లాడుతూ, స్మార్ట్ మీటర్లను ఉపసహరించుకోకుంటే ప్రజా ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఆర్.లక్ష్మణమూర్తి, కె.పెంటారావు, పి.పైడిరాజు, ఎ.సత్యారావు, కె.రమణ, ఎస్.వాసు, రామకృష్ణ, దాసు, బి.మమత ఆర్.విమల, వై.కల్యాణి, ఎం.జయలక్ష్మి, ఎస్.శ్రీదేవి, కె.నూకరాజు, ఆర్.దేవరాజు, గంటా సత్యనారాయణ, ఆర్.అప్పారావు, సురేష్‌కుమార్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

గాజువాక : భెల్ సమీపంలోని విద్యుత్ ఎడిఇ కార్యాలయం వద్ద వామపక్ష పార్టీల ఆధ్వర్యాన ధర్నా నిర్వహించారు. ధర్నాలో స్మార్ట్ మీటర్లను పగులగొట్టారు. ఈ సందర్భంగా సిపిఎం గాజువాక జోన్ కార్యదర్శి ఎం.రాంబాబు మాట్లాడుతూ, అదానీ స్మార్ట్ మీటర్ల బిగింపు వల్ల పేద, మధ్య తరగతి వర్గాలపై పెను భారం పడుతుందన్నారు. సిపిఐ గాజువాక జోన్ కార్యదర్శి కసిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ, స్మార్ట్ మీటర్లను బిగించడమంటే ప్రజల గొంతు నొక్కడమేనన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కె.సంతోషం, ఎం.శ్రీదేవి, కె.కిరీటం, బి.త్రినాధ్‌స్వామి, ఎ.లోకేశ్వరరావు, అప్పలరాజు, వగ్రి వెంకటరావు, వనమాద అప్పలరాజు, గొలగాని అప్పారావు, కె.వనజాక్షి, కె.అచ్యుతరావు, పి.దుర్గారావు, పిల్లా పద్మ తదితరులు పాల్గొన్నారు.

గాజువాకలో ధర్నా చేస్తున్న వామపక్ష నాయకులు

మధురవాడ : గృహాలకు స్మార్ట్ మీటర్లు బిగించే ప్రతిపాదన విరమించాలని డిమాండ్ చేస్తూ మధురవాడ జంక్షన్ నుంచి విద్యుత్ ఇఇ కార్యాలయం వరకు వామపక్ష ప్రజాసంఘాల ఆధ్వర్యాన నిరసన ప్రదర్శన చేపట్టారు. అనంతరం ధర్నా నిర్వహించారు. ఎఐటియుసి, సిఐటియు, ఎపిఎఫ్‌టియు నాయకులు ఎం.పైడిరాజు, డి.అప్పలరాజు, కె.దేవా మాట్లాడుతూ, అదాని లాభాల కోసం ప్రజలెందుకు బలికావాలని ప్రశ్నించారు. ధర్నా అనంతరం విద్యుత్ శాఖ ఇఇ బి.సింహాచలంనాయుడుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు జెడి.నాయుడు, రాజకుమార్, వి.సత్యనారాయణ, ఆర్.బాబూరావు, బిఎన్.మూర్తి, శేషగిరిరావు, ఎమ్‌డి బేగం, బి.కొండమ్మ, కె.బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.

పెదవాల్తేరులో...

పెందుర్తి : కార్మిక, ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యాన పెందుర్తి అంబేద్కర్ విగ్రహం నుంచి విద్యుత్ ఆఫీస్ వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు విశాఖ జిల్లా ఉపాధ్యక్షులు బి.జగన్ మాట్లాడుతూ, విద్యుత్ సంస్కరణలలో భాగంగానే అదాని స్మార్ట్ మీటర్లు వచ్చాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యుత్ సంస్కరణలను శరవేగంగా అమలు చేస్తుందన్నారు. ఈ సంస్కరణలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యవంతులను చేసి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్మిక ప్రజా సంఘాల నాయకులు శ్రీనివాస్, బి.రమణి, కె.అప్పలనాయుడు, ఈశ్వరరావు, రాజు, తిరుపతిరావు, అన్నపూర్ణ, మహాలక్ష్మి, లక్ష్మి, ముత్యాలమ్మ, ఎస్‌వి.అప్పారావు, సూర్యప్రకాశరావు, రాంబాబు, ప్రభుదేవా తదితరులు పాల్గొన్నారు.

చిట్టివలస విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట ధర్నాలో గంగారావు తదితరులు

తగరపువలస : స్మార్ట్ విద్యుత్ మీటర్ల ఏర్పాటును వ్యతిరేకిస్తూ సిపిఎం భీమిలి జోన్ కమిటీ ఆధ్వర్యాన చిట్టివలస సిఐటియు కార్యాలయం నుంచి జ్యూట్ కార్మిక వాడ, జంక్షన్ మీదుగా విద్యుత్ సబ్ స్టేషన్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జివిఎంసి సిపిఎం ఫ్లోర్ లీడర్ డాక్టర్ బి.గంగారావు మాట్లాడుతూ, ప్రీ పెయిడ్ స్మార్ట్ విద్యుత్ మీటర్ల బిగింపు వెంటనే నిలిపి వేయాలని డిమాండ్ చేశారు. పార్టీ జోన్ కార్యదర్శి ఆర్‌ఎస్‌ఎన్.మూర్తి, ఎస్.అప్పలనాయుడు, వి.నాగరాజు, ఎం.రాము తదితరులు పాల్గొన్నారు.

ఆరిలోవ : వామపక్ష, ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యాన ఆరిలోవ హెల్త్‌సిటీలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.మణి మాట్లాడుతూ, విద్యుత్ స్మార్ట్ మీటర్లను బిగిస్తే గృహ వినియోగదారులపై మరింత భారం పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వామపక్ష, ప్రజా సంఘాల నాయకులు కె.లక్ష్మణరావు, వి.నరేంద్రకుమార్, సిహెచ్.కాసుబాబు, పి.శంకర్, ఆర్.రమణమ్మ, బి.రత్నం, కాంతం, కె.సందీప్, బి.చిరంజీవి పాల్గొన్నారు.

గోపాలపట్నం : సిఐటియు, ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యాన గోపాలపట్నం ఎపిఇపిడిసిఎల్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. స్మార్ట్ మీటర్ల బిగింపును తక్షణమే ఆపాలని నినదించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, ప్రజాసంఘాల నాయకులు బలివాడ వెంకటరావు, పి.వెంకటరెడ్డి, ఉరికూటి రాజు, జ్యోతీశ్వరరావు, ఎస్.విజయలక్ష్మి, వి.ప్రభావతి, పి.అనసూయ, కార్యకర్తలు పాల్గొన్నారు.

గోపాలపట్నం విద్యుత్ కార్యాలయం వద్ద నినాదాలు చేస్తున్న సిఐటియు, ప్రజా సంఘాల నాయకులు

మాధవధార : సిపిఎం కంచరపాలెం జోన్ కమిటీ ఆధ్వర్యాన కంచరపాలెం విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం డిఇకి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్.సోమేశ్వరరావు, బి.ఈశ్వరమ్మ, డి.రామారావు, ఎం.ఈశ్వరరావు, బి.సింహాచలం, ఒ.అప్పారావు, పి.మూర్తి, ఎం.కల్యాణి, పి.సత్య పాల్గొన్నారు.

పెందుర్తిలో....

ఎంవిపి.కాలనీ : పెద వాల్తేరు పోలమాంబ ఆలయం వద్దనున్న సబ్‌స్టేషన్ వద్ద వామపక్షాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యాన ధర్నా చేపట్టారు. సిఐటియు మద్దిలపాలెం జోన్ కార్యదర్శి పి.వెంకటరావు మాట్లాడారు. కె.కుమారి, వై.కృష్ణ, జివిఎన్.చలపతి, పీతల అప్పారావు, అనపర్తి అప్పారావు పాల్గొన్నారు.

కంచరపాలెంలో....

విశాఖ కలెక్టరేట్ : తమ ప్రాంతంలో ప్రస్తుతం ఉన్న మీటర్లను తొలగించి స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేస్తే అంగీకరించేది లేదని అల్లిపురం దరి చలువ తోట మహిళలు ముక్త కంఠంతో స్పష్టం చేశారు. సిపిఎం నాయకులు వై.రాజు ఆధ్వర్యంలో వారు ఆందోళన చేపట్టారు. పార్టీ జోన్ కన్వీనర్ ఎం.సుబ్బారావు మాట్లాడారు. సిహెచ్.చంద్రమౌళి, కె.చంద్రశేఖర్ పాల్గొన్నారు.

మధురవాడలో....

రోలుగుంట: స్మార్ట్ మీటర్లు ఏ ఇంటికి పెట్టవద్దని సిపిఎం నాయకులు ఈరెల్లి చిరంజీవి డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని కొంతలం, రత్నంపేట గ్రామాల్లో పర్యటించి స్మార్ట్ మీటర్లతో కలిగే అనర్థాలను మహిళలకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, స్మార్ట్ మీటర్లు బిగించేందుకు ఎవరైనా వస్తే ప్రతిఘటించాలన్నారు. ఇప్పటికే విద్యుత్ చార్జీలతో ఇబ్బందులు పడుతుంటే ఈ స్మార్ట్ మీటర్లతో మరింత చార్జీలు పెరుగుతాయన్నారు. కూటమి ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల విధానాన్ని తక్షణమే రద్దు చేయాలన్నారు.

మాట్లాడుతున్న చిరంజీవి

పైడివాడ అగ్రహారం ఎన్‌టిఆర్ కాలనీకి మౌలిక వసతులు కరువు

- పట్టించుకోని గత వైసిపి ప్రభుత్వం
- కూటమి సర్కారైనా కల్పించాలని వేడుకోలు

ప్రజాశక్తి-సబ్బవరం

మండలంలోని పైడివాడ అగ్రహారం శివారు ఎన్టీఆర్ కాలనీ నిర్మించి ఏడేళ్లు కావస్తున్నా నేటికీ మౌలిక వసతులకు నోచుకోలేదు. గత వైసిపి ప్రభుత్వంలో ప్రజాప్రతినిధుల పక్షపాత వైఖరే కారణంతోనే కల్పించలేదని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. కూటమి ప్రభుత్వమైనా తమ కాలనీలో మౌలిక వసతులు కల్పనకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

2018-19లో తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో పైడివాడ అగ్రహారం గ్రామంలో పిఎంఎవై స్కీం కింద 74 మంది లబ్ధిదారులకు ఇళ్లు మంజూరయ్యాయి. వీరంతా ఇళ్ల నిర్మాణం చేసుకొని ఎన్టీఆర్ కాలనీగా నామకరణం చేశారు. అయితే 2019లో ప్రభుత్వం మారడంతో ఈ కాలనీకి గ్రహణం పట్టింది. లబ్ధిదారులకు ఇంటి పట్టాలు మంజూరు చేయలేదు. 2019లో ఈ కాలనీకి వేసిన విద్యుత్ లైన్‌కి విద్యుత్ సరఫరా నిలిపి వేయడంతో ఏడాది పాటు కాలనీ వాసులు చీకటిలోనే నివాసం ఉండాల్సి వచ్చింది. ఈ గ్రామానికి చెందిన నాటి వైసీపీ నేత ప్రజాప్రతినిధికి ముడుపులు చెల్లిస్తే కాని మళ్ళీ విద్యుత్ సరఫరా పునఃప్రారంభం కాలేదు. ఒకే లైన్ విద్యుత్ స్తంభాలు ఉండడంతో గ్రామస్తులు తమ సొంత నిధులతో వీధులకు విద్యుత్ స్తంభాలు వేసుకొని విద్యుత్ లైనులు వేసుకున్నారు. అయినా ఇళ్లకు మీటర్లు వేయలేదు. గ్రామపంచాయతీ వారు నేటికీ ఆ కాలనీలో తాగునీరు, డ్రైనేజీలు, సీసీ రోడ్లు, విద్యుత్ వీధిలైట్లు వంటి కనీస వసతులు కల్పించలేదు. ఇంటి పట్టాలు, కనీస మౌలిక వసతుల కోసం ఎన్ని సార్లు అడిగినా సంబంధిత అధికారులు పట్టించుకోలేదని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. తాగడానికి నీరు లేకపోవడంతో ఇతర ప్రాంతాలకు వెళ్లి కొనుక్కొని తెచ్చుకుంటున్నామని చెబుతున్నారు. కనీసం చేతి పంపు అయినా పంచాయితీ వారు ఏర్పాటు చేయలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అప్పులు చేసి సొంత గూడు సమకూర్చుకుంటే 2019 నుండి వైసీపీ ప్రభుత్వం రాజకీయ కక్షతో ఇంటి పట్టాలు, తాగునీరు, డ్రైనేజీలు, రోడ్లు, సరైన విద్యుత్ సౌకర్యాలు ఏర్పాటు చేయకపోవడం దురదృష్టకరమన్నారు. వీధి దీపాలు కూడా లేకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ కాలనీ పక్కన సామాజిక అవసరాల కోసం కేటాయించిన స్థలంలో వైసీపీ ప్రభుత్వం హయాంలో కాలనీ ఇళ్లు ఇతర ప్రాంతాలవారికి మంజూరు చేయగా, జగనన్న కాలనీగా నామకరణం చేసి అన్ని మౌళిక వసతులు కల్పించడం జరిగింది. ఇప్పటికైనా ఎన్టీఆర్ కాలనీకి అన్ని మౌళిక వసతులు కల్పించాలని గత మే 27న అర్బన్ హౌసింగ్ ఇళ్ల పరిశీలనకు వచ్చిన రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి కొలుసు పార్థసారథికి స్థానిక ఎంపీటీసీ శీరం అప్పలరాజు, మాజీ ఎంపీటీసీ అక్కిరెడ్డి దుర్గి నాయుడు, స్థానికులు వినతి పత్రం అందజేశారు. ఎన్టీఆర్ కాలనీకి పూర్తి స్థాయిలో అన్ని మౌళిక వసతులు కల్పించి కాలనీ వాసులకు న్యాయం చేయాలని వారు కోరారు.

కనీస వసతులు లేని పైడివాడ అగ్రహారం ఎన్‌టిఆర్ కాలనీ ఇదే...

మౌలిక వసతులు కల్పించాలి

మేము ఇల్లు నిర్మించుకొని ఏడేళ్లయింది. నాటి నుండి చీకటిలో ఉంటున్నాం. డ్రైనేజీ లేక దోమలతో బాధపడుతున్నాం. సీసీ రోడ్లు లేక రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. వీధి లైట్లు పూర్తిస్థాయిలో వేయాలి. తాగు నీటి సదుపాయం కల్పించాలి

- సాలాపు శ్రీను, పైడివాడ అగ్రహారం కాలనీ నివాసి.

ఇళ్ల పట్టాలు ఇవ్వాలి

ఎన్టీఆర్ కాలనీకి ఇళ్ల పట్టాలను వెంటనే అందజేయాలి. తాగునీరు, విద్యుత్ వంటి అన్ని సౌకర్యాలు కల్పించాలి. ఇంటిపన్నులు అందరికీ ఇప్పించాలి.

- కోన దేముడమ్మ, పైడివాడ అగ్రహారం కాలనీ వాసి

రైతులతో మాట్లాడుతున్న సిఐటియు, రైతు సంఘం నేతలు

బలవంతపు భూసేకరణ ఆపాలి

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట : మండలంలో ఎస్ఈజెడ్ పేరుతో మల్లాం, ఆర్ శివరాంపురం, ఆర్ భీమవరం గ్రామాల్లో బలవంతపు భూసేకరణ ఆపాలని ఏపీ రైతు సంఘం, సిఐటియు నేతలు డిమాండ్ చేశారు. భూసేకరణపై ఆయా గ్రామాల్లో రైతులు ప్రజలు తీవ్ర అభ్యంతరం చెప్పడంతో పాటు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం సిఐటియు, రైతు నాయకులు వివి శ్రీనివాసరావు, ఎస్వి నాయుడు, సాంబశివరావు, కొండలరావు శనివారం సంబంధిత గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా రైతులతో సమావేశమై మాట్లాడారు. రైతులకు 2013 భూసేకరణ చట్టంపై అవగాహన కల్పించారు. ఈ ప్రాంతంలో 1691 ఎకరాలు భూములు సేకరించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ప్రజల ఆమోదం లేకుండా ప్రభుత్వం భూసేకరణకు ముందుకు వెళితే ప్రజలతో కలిసి ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు.

నాయకత్వ లక్షణాలు పెంచుకోవాలి

ప్రజాశక్తి-అనకాపల్లి రూరల్ : పిల్లల్లో నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ అవసరమని ఎస్సై రాములమ్మ పేర్కొన్నారు. డిపివి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో ప్రిన్సిపల్ సి.మహాదేవ శాస్త్రి ఆధ్వర్యంలో ఇన్వెస్టిట్యూర్ సెరెమొనీ కార్యక్రమం నిర్వహించారు. అతిథిగా పాల్గొన్న ఎస్సై మాట్లాడుతూ పిల్లల్ని అభినందిస్తూ నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని సూచించారు. మాదకద్రవ్యాలు ఉపయోగించడం వలన జీవితాలు నాశనం అవుతాయని, ఆడపిల్లలతో అసభ్యకరంగా ప్రవర్తించడం, చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేయడం నేరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు వాహన మిత్ర అమలు చేయాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : కూటమి ప్రభుత్వం గత ఎన్నికల మేనిఫెస్టోలో వాగ్దానం చేసిన ప్రకారం రాష్ట్రంలో ఆటో మోటారు వాహనాల డ్రైవర్లకు వాహన మిత్ర రూ.15000 అమలు చేయాలని ఏపి ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పడాల గోవింద్ డిమాండ్ చేశారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో కార్మికులు ర్యాలీ నిర్వహించి ఆర్‌డిఓ కార్యాలయంలో ధర్నా నిర్వహించారు. అనంతరం వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కోరిబిల్లి జగదీష్, ఏఐటియూసీ నాయకులు వాయి బోయిన శేఖర్, ఆటో ఉపాధ్యక్షులు పెద్దిరెడ్ల నాగేశ్వరరావు, కార్మికులు బంగారు రాజు, పాల్గొన్నారు.

ఘనంగా బళ్లారి రాఘవ జయంతి

ప్రజాశక్తి-అనకాపల్లి : తెలుగు నాటక రంగానికి అమూల్య సేవలందించిన బళ్లారి రాఘవ 145వ జయంతి కార్యక్రమం స్థానిక ఎస్పీ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. జిల్లా అదనపు ఎస్పీలు ఎం.దేవప్రసాద్, ఎల్.మోహన రావు బళ్లారి రాఘవ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు నాటక రంగంలో చిరస్థాయిగా నిలిచిన ప్రముఖ నాటక రచయిత, నటుడు, సంఘ సేవకుడు బళ్లారి రాఘవ అని కొనియాడారు. ఆయన తెలుగు నాటక రంగానికి మాత్రమే కాకుండా, సమాజం మార్పు వైపు దారితీసే శక్తిగా కళను ఉపయోగించిన మహానుభావుడని పేర్కొన్నారు. ఆయన రచనలు నేటికీ ప్రజల్లో చైతన్యం నింపుతున్నాయన్నారు. నేటి సమాజ నిర్మాణంలో కళలకు ఉన్న ప్రాధాన్యతను గుర్తించి, విలువలతో కూడిన కళా అభిరుచి యువతలో పెంపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిటిసి డిఎస్పీ బి.మోహనరావు, ఇన్స్పెక్టర్లు లక్ష్మణమూర్తి, బెండి వెంకటరావు, బాల సూర్యారావు, లక్ష్మి, గఫూర్, ఎస్సైలు ప్రసాద్, సురేష్ బాబు, గిరి తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

విశాఖ కలెక్టరేట్ : తెలుగు నాటక రంగ ప్రముఖులు బళ్లారి రాఘవ జయంతి వేడుకలు శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా జరిగాయి. డిఆర్‌ఒ బిహెచ్.భవానీ శంకర్ పాల్గొన్నారు.

ఎంవిపి.కాలనీ : జివిఎంసి ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మేయర్ పీలా శ్రీనివాసరావు, జివిఎంసి అదనపు కమిషనర్ ఎస్ఎస్.వర్మ పాల్గొన్నారు. పోలీస్ కమిషనరేట్‌లో జరిగిన కార్యక్రమంలో రాఘవ చిత్రపటానికి సిపి డాక్టర్ శంఖబ్రత బాగ్చి పూలమాల వేసి నివాళ్లర్పించారు.

నేత్ర పరీక్షలు చేస్తున్న దృశ్యం

టిడ్కో కాలనీలో వైద్య శిబిరం

ప్రజాశక్తి-పరవాడ : మండలంలోని పరవాడ జేఎన్ఎన్‌ఆర్ఎం టిడ్కో కాలనీలో దాన్ ఫౌండేషన్, ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో శనివారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ క్యాంపులో కంటి ఆపరేషన్ల అవసరమున్నవారిని ఆసుపత్రికి తరలించి అవసరమైన చికిత్సకు ఏర్పాట్లు చేశారు. మహిళలకు గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్, ఈసీజీ, బీపీ, షుగర్ వంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ నెల 13వ తేదీన మరోసారి ఈ కాలనీలో వైద్య సేవలు అందించనున్నట్లు దాన్ ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో దాన్ ఫౌండేషన్ నుండి సుహాసిని, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పి.మాణిక్యం, మండల అధ్యక్షురాలు మన్యాల బంగారమ్మ, కార్యదర్శి తుంపాల అన్నపూర్ణ, సభ్యులు సీత, సరోజినీ, వరలక్ష్మి, పద్మ, ఈగల అప్పలరాజు, గోపాలరావు, సింహాచలం, అబద్ధం, రాజకుమారి, సాయి వెంకటి, సునీత, అరుణ, వరలక్ష్మి, రమణమ్మ, కనక మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బానయ్య కోనేరులో పారిశుధ్య పనులు చేపట్టాలి

ప్రజాశక్తి-చోడవరం రూరల్ : చోడవరం బానయ్య కోనేరులో పారిశుధ్యం పనులు చేయాలని చేపట్టాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సిపిఐ నాయకులు రెడ్డిపల్లి అప్పలరాజు, ఇతర నాయకులు బానయ్యకోనేరు ప్రాంతంలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలవలో చెత్త పేరుకుపోవడం వల్ల మురికి నీరు వెళ్లకుండా నీరు నిల్వ ఉండిపోతుందని చెప్పారు. దీని వల్ల దుర్గంధం వ్యాపించి అక్కడ నివసిస్తున్న ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంవత్సరాలు బ్లీచింగ్ ఫినాయిల్ వీధిలోని వేయడం లేదన్నారు. ఇప్పటికైనా బానయ్యకోనేరులో పారిశుధ్య పనులు వెంటనే చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సోమాదుల దేవి, ఓమ్ము సత్యవతి పాల్గొన్నారు

క్రమశిక్షణాయుత విద్యతో రాణింపు

విద్యార్థులతో మాట్లాడుతున్న హైకోర్టు న్యాయమూర్తి రవి

ప్రజాశక్తి-సబ్బవరం : క్రమశిక్షణతో కూడిన విద్యతో రాణించవచ్చని ఏపి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చీమలపాటి రవి అన్నారు. మండలంలోని దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయంలో న్యాయశాస్త్రంలో 3, 5 సంవత్సరాల కోర్సుల్లో ప్రవేశం పొందిన మొదటి సంవత్సరం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రవి మాట్లాడుతూ ముందు ఒక మంచి పౌరుడుగా ఉండగలిగినప్పుడే ఒక మంచి న్యాయవాదిగా ఉండగలరని, ఈ లక్షణాలన్నీ ఆపోషణ పట్టుకున్నప్పుడే ఉన్నత స్థాయికి చేరగలరని తెలిపారు. చాలామంది మొదటి తరం లాయర్లు గా ఉన్నవారు ఉన్నారని, మూడు నుంచి నాలుగు తరాలుగా న్యాయవాద వృత్తిలో ఉన్న వారు కూడా న్యాయవాదులుగా ఉన్నారని, ఇద్దరూ ఒకే రకమైన కష్టం చేస్తేనే న్యాయవాద వృత్తిలో రాణించగలరని చెప్పారు. అనంతరం యూనివర్సిటీ సౌకర్యాలు, ఆహారానాణ్యత గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్స్ సందర్శించి అక్కడ కల్పించిన సౌకర్యాలు పరిశీలించి సౌకర్యాలు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ డి సూర్య ప్రకాష్‌రావు, బార్ కౌన్సిల్ మెంబర్స్ నరసింగరావు, రామ జోగేశ్వరరావు , విశ్వవిద్యాలయ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు

ఎన్‌టిఆర్ ఆసుపత్రిలో నెఫ్రాలజీ వైద్య శిబిరం

ప్రజాశక్తి-అనకాపల్లి, అనకాపల్లి రూరల్ : స్థానిక ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రిలో శనివారం నెఫ్రాలజీ వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనకాపల్లి మండలం మాకవరం, మాటూరు, వుడేరు, మామిడిపాలెం, సంపత్ పురం, బగులవాడ, చింతనిప్పుల అగ్రహారం, వేట జంగాల పాలెం, కుంచంగి, రొంగలి వానిపాలెం, సుందరయ్య పేట గ్రామాలలో జరిగిన ఉచిత కిడ్నీ సంబంధ సమస్యలపై స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ మన ప్రాంతంలో ఎక్కువగా మైనింగ్ జరుగుతున్న ఏరియాలలో ఆ గ్రామ ప్రజలు కిడ్నీ సంబంధిత సమస్యలతో బాధపడుతూ, మరణించిన సందర్భాలు ఉన్నాయని తెలిపారు. ఆయా గ్రామాల ప్రజల కోసం ఈ ఉచిత కిడ్నీ స్క్రీనింగ్ శిబిరాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 136 మంది కిడ్నీ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేశారు. హాస్పిటల్లో ప్రతి రెండవ, నాలుగవ శనివారం కిడ్నీ వ్యాధి వైద్య నిపుణులు హాజరవుతారని వారి వద్ద ఉచితంగా వైద్యం పొందవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో హాస్పిటల్ కమిటీ డైరెక్టర్లు, గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర, సర్పంచులు, ఎంపీటీసీలు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైవాడ కాలువ బ్రిడ్జిని పునర్నిర్మించాలి

దేవరాపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద నిరసన

ప్రజాశక్తి-దేవరాపల్లి

కె.కోటపాడు మండలం ఉగ్గినవలస, విజయనగరం జిల్లా వేపాడ మండలం కృష్ణరాయుడు పేట గ్రామాల బస్టాప్ వద్ద కుంగిపోయిన రైవాడ కాలువ బ్రిడ్జిని వెంటనే పునర్నిర్మించాలని కోరుతూ దేవరాపల్లి ఆర్‌టిసి కాంప్లెక్స్ ఆవరణలో ప్రయాణికులు శనివారం నిరసన తెలిపారు. వీరికి సిపిఎం జిల్లా కార్యదర్శివర్గసభ్యులు డి.వెంకన్న మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ విశాఖపట్నం నుండి కొత్తవలస, ఎస్.ఆనందపురం మీదుగా దేవరాపల్లికి 12డి నెంబర్ బస్సులు ప్రతి 15 నిమిషాలకు ఒకటి రాకపోకలు సాగించేవని తెలిపారు. అయితే ఈమార్గంలో కృష్ణరాయుడుపేట, ఉగ్గినవలస బస్టాప్ వద్ద రైవాడ కాలువపై ఉన్న ఈ బ్రిడ్జి కుంగిపోయిందన్నారు. దీంతో ఆర్‌టిసి యాజమాన్యం హెయిర్ బస్సులను బ్రిడ్జి కూలిన ప్రాంతం నుండి విశాఖ వరకు నడుపుతుండగా, ప్రభుత్వ ఆర్టీసీ బస్సులను కె.కోటపాడు, పెందుర్తి మీదుగా విశాఖపట్నం నడుపుతున్నాయని తెలిపారు. దీని వల్ల కొత్తవలస, ఎస్.ఆనందపురం మధ్య ఉన్న కె.కోటపాడు మండలంలోని పోతనవలస, ఉగ్గినవలస, కొరువాడ, డి.అగ్రహారం, లంకవానిపాలెం, విజయనగరం జిల్లా వేపాడ మండలం కృష్ణరాయుడుపేట, కుమ్మపల్లి, కొత్తవలస మండలంలోని ముసిరాం, దేవాడ, వియ్యంపేట, తుమ్మికాపల్లి గ్రామాల ప్రజలు ప్రయాణానికి తీవ్ర ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ గ్రామాల్లో ఉన్న పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సచివాలయ ఉద్యోగులు విధులకు హాజరు కావడానికి నానా అగచాట్లు పడుతున్నారని వాపోయారు. రోజూ వందలాది వాహనాలు రాకపోకలు సాగించే ఈ ప్రధాన రహదారిపై బ్రిడ్జి కూలిపోతే ప్రభుత్వ ఇంత నిర్లక్ష్యంగా వదిలేయడం దారుణమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, జివిఎంసి అధికారులు స్పందించి వెంటనే రైవాడ కాలువపై కుంగిపోయిన బ్రిడ్జిని పునర్నిర్మించి ప్రజల ప్రయాణ కష్టాలు తీర్చాలని వెంకన్న డిమాండ్ చేశారు.

దేవరాపల్లి కాంప్లెక్స్ ఎదుట నిరసన తెలుపుతున్న ప్రయాణికులు

యోగాలో పతకాలు సాధించిన విద్యార్థులు

జాతీయ స్థాయి యోగా పోటీల్లో పతకాలు

ప్రజాశక్తి-చోడవరం : జాతీయస్థాయి యోగ ఆన్‌లైన్ పోటీల్లో చోడవరం పతంజలి యోగా శిక్షణ కేంద్రం యోగ విద్యార్థులు పతకాలు సాధించారు. బెంగుళూరు శివ జ్యోతి యోగ కేంద్రం ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన ఈ పోటీల్లో పతంజలి యోగా గురువు పుల్లేటి సతీష్ ఆధ్వర్యంలో వద్ద 8 సంవత్సరాల లోపు విభాగంలో బి.సిసిరా మొదటి స్థానం, ఓ.వాణిశ్రీ రెండు స్థానం, గీతాశ్రీ మూడో స్థానం, డి.ఈశ్వర్ చంద్ర నాలుగో స్థానం, 8 నుండి 12 సంవత్సరాల విభాగంలో ఓ.వర్షిని మొదటి స్థానం, జి దీక్షిత రెండవ స్థానం, వి.ప్రియాంషి మూడవ స్థానం, 12 నుండి 15 సంవత్సరాల విభాగంలో ఓ.శ్యాంప్రసాద్ యాదవ్ మొదటి స్థానం, జి.వర్షిని రెండు స్థానం, 15 నుండి 20 సంవత్సరాల విభాగంలో ఎం.శ్రీహిత మొదటి స్థానం, 20 నుండి 25 సంవత్సరాల విభాగంలో డి.జస్వంత్ కుమార్ మొదటి స్థానం, కె.రేష్మీ రెండో స్థానం, 32 నుంచి 45 సంవత్సరాల విభాగంలో కె సంతోష్ కుమార్ మొదటి స్థానం, కె.లక్ష్మి రెండు స్థానం సాధించారని యోగ గురువు పుల్లేటి సతీష్ తెలిపారు.

పింగళి వెంకయ్యకు ఘన నివాళి

ప్రజాశక్తి-అనకాపల్లి : స్థానిక ఏఎంఏఎల్ కళాశాలలో పింగళి వెంకయ్య 149వ జయంతి వేడుకలు శనివారం నిర్వహించారు. ముందుగా పింగళి వెంకయ్య చిత్రపటానికి ప్రిన్సిపాల్ డాక్టర్ గెల్లా జయబాబు పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ దేశానికి మూడు రంగుల జాతీయ జెండాను రూపొందించారన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నిరంజన్, వివిధ శాఖాధిపతులు, సూపరింటెండెంట్ అనూరాధ, ఎన్ఎస్ఎస్ అధికారులు బిఎంవిపి నాయుడు, సూరిబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

నర్సీపట్నంటౌన్ : జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య జయంతి వేడుకలను స్థానిక శాఖ గ్రంథాలయంలో లైబ్రేరియన్ పి దమయంతి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు ప్రభాకర్ పాల్గొన్నారు.

భీమునిపట్నం : జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య జయంతిని శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్టూడెంట్ యునైటెడ్ నెట్‌వర్క్ ఆధ్వర్యాన నిర్వహించిన ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గాడు చిన్నికుమారి లక్ష్మి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, కళాశాల ప్రిన్సిపల్ రాంప్రసాద్, స్టూడెంట్ యునైటెడ్ నెట్ వర్క్ అధ్యక్షులు ఆర్.బసవకృష్ణమూర్తి పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-కశింకోట : మండలంలోని జి.భీమవరం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ కలం శ్రీనివాసరావు అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన కుటుంబానికి తాళ్లపాలెం శ్రీవిజయలక్ష్మి ఆటో యూనియన్ ఆధ్వర్యాన రూ.13వేలు ఆర్థిక సాయం అందించారు. శ్రీనివాసరావు ఆటో యూనియన్‌లో సభ్యుడు కావడంతో తోటి కార్మికులు ఈ సహాయం చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు పచ్చికూర నాగేశ్వరరావు, కర్రి లోవరాజు, జెర్రిపోతుల సన్యాసినాయుడు, బూడిద శివ, గుమ్మడి నారాయణరావు, రమణ, మదిన శ్రీనివాసరావు, చేరండా శ్రీనివాసరావు, ఎర్రంశెట్టి రవి కుమార్, బండారు బాబురావు పాల్గొన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఆటో డ్రైవర్లు

కానిస్టేబుళ్లుగా యువకుల ఎంపిక

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలోని తారువ గ్రామానికి చెందిన రాయపురెడ్డి అన్వేష్ కానిస్టేబుల్ ఫలితాల్లో 147 మార్కులతో విశాఖ గ్రామీణ బీసీ డీ కేటగిరీలో 12వ ర్యాంకు సాధించాడు. సాధారణ రైతు కుటుంబానికి చెందిన అన్వేష్ ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఎంఎస్సీ పూర్తి చేశాడు. విజయనగరం జిల్లా ఎల్.కోటలో బంధువుల వద్ద ఉండి, రోజూ స్థానిక గ్రంథాలయానికి వెళ్లి పుస్తకాలు చదివి పరీక్షకు సిద్ధమయ్యాడు. గతంలో ఎస్ఐ ఫలితాల్లో కేవలం 17 మార్కుల తేడాతో ఉద్యోగం కోల్పోయినా, మళ్లీ పట్టుదలతో ఈ విజయాన్ని అందుకున్నాడు. అతని చెల్లెలు ఉష కూడా అదే విశ్వవిద్యాలయంలో ఎంఎస్సీ చేసి గ్రూప్స్‌కు సన్నద్ధమవుతోంది. ఎస్ఐ ఉద్యోగమే తన లక్ష్యమని చెప్పారు. అన్వేష్‌కు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

మండలం రైవాడ గ్రామానికి చెందిన వాండ్రాసి దేముడునాయుడు ఏపీఎస్పీ కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. సత్యారావు, ఈశ్వరమ్మ దంపతుల రెండవ కుమారుడైన దేముడునాయుడు కానిస్టేబుల్ ఫలితాల్లో 118.5 మార్కులు సాధించాడు. ఇతని అన్నయ్య సింహాచలంనాయుడు చోడవరం ట్రెజరీలో పనిచేస్తున్నాడు. ఎస్ఐ పోస్టుని సాధించడమే తన జీవితాశయమని వాండ్రాసి దేముడునాయుడు చెప్పారు.



రాయపురెడ్డి అన్వేష్, వాండ్రాసి దేముడునాయుడు

మాట్లాడుతున్న వైసిపి నేత దిలీప్‌కుమార్

అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన చంద్రబాబు

ప్రజాశక్తి-అనకాపల్లి, అనకాపల్లి రూరల్ : ప్రజలకు అబద్ధపు హామీలు ఇచ్చి మోసగించి కూటమి నేతలు, చంద్రబాబు గద్దెనెక్కారని వైసిపి రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్ అన్నారు. అనకాపల్లి మండలం మామిడిపాలెం, పాపయ్యపాలెం, పాపయ్యసంతపాలెం, కొండుపాలెం, బర్మాకాలనీ తదితర గ్రామాలలో జరిగిన "బాబు షూరిటీ -మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. వైసిపి నియోజకవర్గం ఇన్‌ఛార్జి మలసాల భరత్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు, కశింకోట జడ్పీటీసీ శ్రీధర్ రాజు, వైసిపి నాయకులు పెద్దిశెట్టి గోవింద్, మందపాటి జానకి రామరాజు, కలగా గున్నయ్య నాయుడు, కరక సోమునాయుడు, జాజుల రమేష్, కేయం నాయుడు, బొడ్డేడ శివ, కోరుకొండ రాఘవ, వేగి త్రినాథ్, పాల్గొన్నారు.

సబ్సిడీపై పశుదాణా పంపిణీ

ప్రజాశక్తి-కశింకోట : మండలంలోని తాళ్లపాలెం గ్రామీణ పశు వైద్య కేంద్రం వద్ద సబ్సిడీపై పశుదాణా శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో కన్నూరుపాలెం పశు వైద్య అధికారిణి ఏ. దయానా, కూటమి నాయకులు, ఉల్లింగల రమేష్, కాయలు మురళి, తాళ్లపాలెం జెవిఓ కరుణశ్రీ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు ఆరోగ్యం

తల్లిపాలు వసతిని పరిశీలిస్తున్న సిడిపిఒ లలితకుమారి

ప్రజాశక్తి-కె.కోటపాడు

మండలంలోని చౌడువాడ, కింతాడ శివారు రామచంద్రపురం గ్రామాల్లో శనివారం తల్లి పాలు వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ లలితకుమారి మాట్లాడుతూ తల్లి పాలు బిడ్డ హక్కు, తల్లి పాలు ఇవ్వడం వలన బిడ్డతోపాటు అమ్మకు కూడా శారీరకంగా, మానసికంగా ఆర్థికంగా రక్షణ లభిస్తుందని తెలిపారు. చౌడువాడ పిహెచ్‌సిలో ఏర్పాటు "తల్లి పాలు ఇచ్చే వసతి"ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా అవగాహనా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ కె.మాలంనాయుడు, గ్రామ పెద్దలు జూరెడ్డి రాము, రొంగలి అప్పలనాయుడు, కొల్లి స్వామినాధం పాల్గొన్నారు. కె.కోటపాడు అంగన్వాడీ కేంద్రాల్లో తల్లిపాల శ్రేష్ఠత ఆరోగ్యప్రయోజనాల గురించి అంగన్వాడీ కార్యకర్తలు డోకల కుమారి, మంగళగిరి లక్ష్మి, గాలి గౌతమి తదితరులు తల్లులకు అవగాహన కల్పించారు.

చోడవరం : తల్లులు పౌష్టికాహారం తీసుకుంటే బిడ్డలు ఆరోగ్యంగా పుడతారని స్థానిక ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజు అన్నారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శ్రీ సీతారామ ఫంక్షన్ హాల్‌లో శనివారం నిర్వహించిన తల్లిపాలు వారోత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. గర్భిణీలకు సీమంత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు గూనూరు మల్లునాయుడు, ఐసిడిఎస్ పిఠ ఐసిడిఎస్ పిడి, ఎంపిపి గాడి కాసులమ్మ, ఎంపీటీసీ రూపాదేవి అంగన్వాడీ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

రావికమతం : తల్లిపాల ప్రాముఖ్యతపై తల్లులు అందరూ అవగాహన పెంచుకోవాలని కవగుంట సర్పంచ్ దాసరి సూర్యకుమారి సూచించారు. తల్లిపాలు వారోత్సవాల్లో పాల్గొన్న సర్పంచ్ మాట్లాడుతూ. గర్భిణీలు ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా సరఫరా చేస్తున్న పౌష్టిక ఆహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ వెంకటలక్ష్మి, ఏఎన్ఎం వరలక్ష్మి, ఆశ రాము, గర్భిణీలు, బాలింతలు పలువురు పాల్గొన్నారు.

ఆనందపురం : మండలంలోని కణమాం పంచాయతీ పరిధి గొరింట గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. తల్లిపాల ప్రాధాన్యత, నవజాత శిశువుల ఆరోగ్యంపై తల్లిపాల ప్రభావం, తల్లిపాలలోని పోషక విలువలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆబోతు అప్పలరాము, వైస్ సర్పంచ్ బంక సూరిబాబు, బత్తుల ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ ఆబోతు అప్పలరాము

గాజువాక : తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని షీలానగర్ కిమ్స్ కడల్స్ హాస్పిటల్‌లో తల్లిపాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అనుష మాట్లాడుతూ అప్పుడే పుట్టిన శిశువుకు తప్పని సరిగా ముర్రుపాలు పట్టించాలన్నారు. రెండేళ్ళ వరకు కచ్చితంగా తల్లిపాలు ఇవ్వాలని సూచించారు. అనంతరం గర్భిణీలు, తల్లులకు పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు.

సీతమ్మధార : జివిఎంసి 55వ వార్డు పరిధి కంచరపాలెం-2 అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. తల్లిపాల ప్రాధాన్యతను ఐసిడిఎస్ మర్రిపాలెం సెక్టార్ సూపర్‌వైజర్ జెటిఎన్ జ్యోతి వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త కె.సన్యాసమ్మ, ఎఎన్ఎం, ఎఎన్ఎం, ఆశ వర్కర్ పాల్గొన్నారు.

అన్నదాత సుఖీభవతో రైతులకు ఆసరా

- స్పీకర్ అయ్యన్న, మంత్రి డోలా - ఖాతాల్లో నగదు జమ

గాజువాకలో చెక్కు ఇస్తున్న మంత్రి డోలా

ప్రజాశక్తి -కోటవురట్ల: అన్నదాత సుఖీభవ పథకం అన్నదాతకు ఆసరాగా ఉంటుందని అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు, శనివారం మాకవరపాలెం మండలంలో సుఖీభవ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా 46.85 లక్షల రైతులకు 3,174 కోట్లు జమ కానున్నట్లు తెలిపారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వవాటా 2,343 కోట్లు, కేంద్ర ప్రభుత్వం 831 కోట్లు, విడుదల చేసినట్లు తెలిపారు. అదేవిధంగా అనకాపల్లి జిల్లాలో 2.31 లక్షల మంది రైతులకు 161.70 కోట్లు విడుదలవుతున్నట్లు తెలిపారు. ఎన్నికల హామీల్లో భాగంగా అన్నదాత సుఖీభవ పథకం ద్వారా మూడు విడతలలో రైతులకు 20,000 అందజేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. అన్నదాత కుటుంబాల్లో ఆనందమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటరమణ, తాండవ కాలువ చైర్మన్ కరక సత్యనారాయణ, నర్సీపట్నం జడ్పీటీసీ సభ్యురాలు రమణమ్మ, మార్కెట్ యార్డ్ చైర్మన్ గవరెడ్డి వెంకటరమణ, తహసిల్దార్ వెంకటరమణ, జనసేన పార్టీ ఇంచార్జ్ సూర్యచంద్ర పాల్గొన్నారు.

నక్కపల్లి: అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ చెక్కును హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు రైతులకు అందజేశారు. మండలంలో దొంకాడ గ్రామంలో శనివారం పాయకరావుపేట నియోజక వర్గం స్థాయి అన్నదాత సుఖీభవ – పిఎం కిసాన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాయకరావుపేట నియోజక వర్గంలో నాలుగు మండలాలకు సంబంధించి 39,323 లబ్దిదారులకు గాను 26.19 కోట్ల రూపాయల చెక్కును రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో తాతయ్యబాబు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేస్తుందన్నారు. సంక్షేమం, అభివృద్ధి పనులు చేపడుతూ రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు, నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు, పిఏసిఎస్ అధ్యక్షులు, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

రావికమతం: సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేయడం జరుగుతుందని చోడవరం శాసనసభ్యులు కెఎస్ఎన్ఎస్ రాజు అన్నారు. అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ పథకాన్ని శనివారం రావికమతం జడ్పీ హైస్కూల్ లో ప్రారంభించారు. ఈ ఆయన మాట్లాడుతూ, చోడవరం నియోజవర్గం రైతుల ఖాతాల్లో రూ.34.18 కోట్లు జమ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రావికమతం మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు కోమటి శంకర్రావు, స్థానిక సర్పంచు గెంజి మోది నాయుడు, ఎంపీటీసీ వేపాడ నాగేశ్వరరావు, టిడిపి సీనియర్ నాయకులు కోట గోవిందు, మల్లు నాయుడు, పెదబాబు, సత్యనారాయణ పాల్గొన్నారు.

గొలుగొండ: మండల పరిషత్ కార్యాలయంలో శనివారం అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ నిధుల విడుదల కార్యక్రమాన్ని లైవ్ ప్రసారాన్ని ఏర్పాటు చేశారు. ఈ ప్రసారాన్ని రైతులు వీక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు అడిగర్ల అప్పలనాయుడు, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పుల్లేటికుర్తి రమేష్, మాజీ సర్పంచ్ సుర్ల బాబ్జి, పారేపల్లి నాగేశ్వరరావు, మాజీ ఎంపిపి లక్ష్మీనారాయణ, పిఏసిఎస్ మాజీ అధ్యక్షులు కొల్లాన కొండలరావు, గండేపల్లి రాము పాల్గొన్నారు.

అనకాపల్లి: అన్నదాతలను ఆదుకోవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ విజయ కృష్ణన్, అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అన్నారు. స్థానిక శంకరన్ సమావేశం మందిరంలో శనివారం పిఎం కిసాన్ నిధులు రూ.2 వేలు, అన్నదాత సుఖీభవ పథకం ద్వారా మొదట విడతగా రూ.5000 కలిపి మొత్తం రూ.7000 రైతులు ఖాతాల్లో జమ చేయడం జరిగింది. ఇందులో పాల్గొన్న కలెక్టర్, ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ -పీఎం కిసాన్ 11 కింద అనకాపల్లి జిల్లాలో 2,42,536 మంది లబ్ధిదారులు ఉండగా 161.45 కోట్ల రూపాయలు విడుదల చేసినట్లు చెప్పారు. అనకాపల్లి నియోజకవర్గంలో 22,314 మంది లబ్ధిదారులుగాను 14.83 కోట్ల రూపాయలు విడుదల చేసినట్లు తెలిపారు. హార్టికల్చర్, వ్యవసాయంగా పాత పెండింగ్లో ఉన్న బకాయిలు 55 కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగ జగదీష్, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, డీసీఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ, ఆర్డీవో షేక్ అయిషా, వ్యవసాయ శాఖ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

దేవరాపల్లి : మండల కేంద్రం దేవరాపల్లి రైవాడ అతిథి గృహం ఆవరణలో శనివారం నియోజకవర్గస్థాయి అన్నదాత సుఖీభవ కార్యక్రమం వ్యవసాయ శాఖ అధికారి ఎల్వ్ కాంతమ్మ అధ్యక్షతన జరిగింది. ఇందులో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ నియోజక వర్గంలో 45,355 మంది రైతులకు 30 కోట్ల 25 లక్షలు మంజూరైనట్లు చెప్పారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పెద్దాడ వెంకటరమణ, డిడి నాయుడు, కిలపర్తి భాస్కరరావు, పోతల పాత్రునాయుడు పాల్గొన్నారు

సబ్బవరం : స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం జరిగిన అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ చెక్కులు

అనకాపల్లిలో చెక్కును ఇస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గంలో 18590 మంది రైతులకు లబ్ధి చేకూరుతుందని తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కెరమామణి, ఇంచార్జి ఎంపిడీవో కె.శివప్రసాద్ నారాయణరావు, తాసిల్దార్ బి. చిన్నికృష్ణ, వ్యవసాయ అధికారి పి. సత్యనారాయణ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

యలమంచిలి : మండలంలోని రామారాయుడు పాలెం గ్రామంలో జరిగిన అన్నదాత సుఖీభవ నిధుల విడుదల కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్, రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గంలో 33,731 మంది రైతులకు రూ.22కోట్ల 42 లక్షలు జమ అయినట్లు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ సందీప్, ఏడిఏ జాహ్నవి, బిసిటి కెవికె ఏడిఆర్ శైలజ, నాగేంద్ర ప్రసాద్, శ్రీహరి, వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.

గాజువాక : రైతులు ముఖాల్లో ఆనందం చూడటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని విశాఖ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి డోల శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ మొదటి విడత పంపిణీని గాజువాక తహశీల్దార్ కార్యాలయంలో శనివారం స్థానిక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్‌తో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రూ.14 వేలు, కేంద్రం రూ. 6 వేలు కలిపి మొత్తం రూ.20 వేలు మూడు విడదలగా రైతులు ఖాతాల్లో జమ చేస్తామన్నారు. గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ, పట్టణాల్లో కూడా రైతులను గుర్తించడానికి ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. పట్టణంలో నివసిస్తున్న రైతులు వాణిజ్య పంటలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అగనంపూడి, పాలవలస, దువ్వాడకు చెందిన రైతులు పాల్గొన్నారు.

పద్మనాభం : మండలంలోని పాండ్రంగి గ్రామంలో ఏర్పాటుచేసిన అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ నిధులు విడుదల కార్యక్రమంలో విశాఖ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి డోల శ్రీబాల వీరాంజనేయస్వామి పాల్గొన్నారు. జిల్లాలోని భీమిలి, ఆనందపురం, పద్మనాభం, చినగదిలి మండలాలకు చెందిన 13972 రైతులకు రూ.10 కోట్లు 2 రెండు లక్షలా 849ను ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ చిరంజీవిరావు, తాత అప్పయ్య, కె.రామస్వామినాయుడు, కె.రమణ, దామోదరరావు తదితరులు పాల్గొన్నారు.

నక్కపల్లిలో చెక్కు ఇస్తున్న చైర్మన్

సంపద కేంద్రాన్ని పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి

చెత్తను సంపద తయారీ కేంద్రాలకు తరలించాలి

ప్రజాశక్తి -నక్కపల్లి: గ్రామాల్లో తడి పొడి చెత్తను సేకరించి సంపద తయారీ కేంద్రాలకు తరలించాలని మండల ప్రత్యేక అధికారి జి.విజయ అన్నారు. మండలంలో శనివారం ఎంపీడీవో డి సీతారామరాజు తో కలిసి ఆమె వేంపాడు గ్రామంలో సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించారు. వర్మీ కంపోస్ట్ తయారీ విధానాన్ని పరిశీలించారు. సంపద కేంద్రం ద్వారా పంచాయతీలకు ఆదాయం సమకూర్చు కోవాలని సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణపై పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అనంతరం టైలరింగ్ ట్రైనింగ్ సెంటర్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీను పాల్గొన్నారు.

అధికారులతో సమీక్ష చేస్తున్న ప్రవీణ

మహిళలకు ఫ్రీ బస్‌పై సమీక్ష

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలలో భాగంగా ఈనెల 15 నుండి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం ప్రారంభించనుంది. ఈ కార్యక్రమంపై జిల్లా ప్రజా రవాణా అధికారిని వి ప్రవీణ స్థానిక ఆర్టీసీ డిపోలో సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ పథకం స్త్రీ శక్తి పేరుతో అమలులోకి రానుందని మహిళలకు జీరో ఫేర్ టిక్కెట్లు, ప్రయాణ దూరం, రాయితీ వివరాలు స్పష్టంగా ఉంటాయని ఆమె అన్నారు. ఉచిత ప్రయాణానికి కేంద్రం లేదా రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన గుర్తింపు కార్డ్ తప్పనిసరని తెలిపారు. ఈ కార్యక్రమం లో నర్సీపట్నం ఆర్టీసీ డిపో మేనేజర్ ఎంఎస్ఎన్ ధీరజ్, గ్యారేజ్ ఇన్చార్జ్ పి ఆచారి పాల్గొన్నారు.

శస్త్ర చికిత్స చేస్తున్న పశు వైద్యాధికారి

ఆవుకు అరుదైన శస్త్ర చికిత్స

ప్రజాశక్తి -వడ్డాది: చూడి ఆవునకు అరుదైన శస్త్ర చికిత్సను బుచ్చియ్యపేట మండలం వడ్డాదిలో చేశారు. వడ్డాది ఎస్సీ కాలనీకి చెందిన కోరుకొండ రాముకి చెందిన చూడి పశువు గత 15 రోజుల నుండి తిండి తినక కడుపు పొంగిపోయి బాధపడుతూ ఉండేది. దీంతో రాము పశువుని బుచ్చియ్య పేట పశు వైద్యాధికారిని పద్మజా పరీక్షించారు. మాడుగుల మండలం కేజే పురంలో పశు వైద్యాధికారి శివకుమార్ శనివారం ఆవుకి చికిత్స చేస్తే ప్లాస్టిక్ సంచులను తొలగించారు. దీంతో పశువుకి ప్రాణాపాయం తప్పింది. వడ్డాదిలో పశు వైద్య అధికారి లేకపోవడంతో బుచ్చియ్యపేట లేదా జగన్నాధపురం వెళ్లడానికి రైతులు తీవ్ర ఇబ్బందులు గురి అవుతున్నారని పలువురు ఆవేదన చెందుతున్నారు వడ్డాదిలో పశువైద్యాధికారిని నియమించాలని పలువురు కోరుతున్నారు.

అధ్వానంగా డ్రెయినేజీ

- దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్న కాలనీవాసులు

ప్రజాశక్తి -నక్కపల్లి: నక్కపల్లిలోని వెంకట నగర్ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా ఉండడంతో కాలనీవాసులు మురికినీటి దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ మేరకు శనివారం కాలనీవాసులు అధ్వానంగా ఉన్న డ్రైనేజీ ని చూపిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కాలువ నిర్మాణం చేపట్టి, నిధుల కొరత కారణంగా అసంపూర్తిగా కాలువ పనులు నిలుపుదల చేశారని, దీని కారణంగా వాడుక నీరు ఇళ్ల మధ్యనే నిలిచిపోవడంతో మురుగునీటి దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. విపరీతంగా దోమలు వ్యాప్తి చెందడంతో వ్యాధుల బారిన పడుతున్నామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోలేదని వారు వాపోయారు. ఇప్పటికైనా అధికారులు, ప్రభుత్వం స్పందించి సమస్యను పరిష్కరించాలని పలువురు మహిళలు , కాలనీ వాసులు డిమాండ్ చేశారు.

డ్రెయినేజిని చూపుతున్న మహిళలు

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

-విశాఖ, అనకాపల్లిలో ఫ్యాప్టో ధర్నాలు

అనకాపల్లిలో మాట్లాడుతున్న చిన్నబ్బాయి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఫ్యాప్టో ఆధ్వర్యాన శనివారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టిఆర్.అంబేద్కర్, ఎపిటిఎఫ్ 257 జిల్లా కార్యదర్శి టి.రామకృష్ణారావు, ఎపిటిఎఫ్ 1938 కార్యదర్శి ఆర్‌వి.వీరభద్రరావు మాట్లాడారు. పి4 కార్యక్రమాలను ఉపాధ్యాయులకు నిర్బంధం చేయకూడదన్నారు. ఖాళీగా ఉన్న ఎంఇఒ-1 పోస్టులను కామన్ సీనియార్టీ ప్రాతిపదికన ఉద్యోగోన్నతుల ద్వారా ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉపాధ్యాయులతో భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు బోధనేతర కార్యక్రమాలు లేకుండా చేయాలని కోరారు. ఏకీకృత సర్వీస్ రూల్స్ సమస్యను పరిష్కరించి. విద్యాశాఖలో ఉన్న అసంబద్ధతను తొలగించాలన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు దాసరి నాగేశ్వరరావు, ఎపిటిఎఫ్ 257 జిల్లా అధ్యక్షులు సిహెచ్.కరుణాకర్, ఎపిటిఎఫ్ 1938 అధ్యక్షులు టి.ధనుంజయ్‌రావు పాల్గొన్నారు.

విశాఖలో ధర్నా నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

అనకాపల్లి : ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) పిలుపు మేరకు ఉపాధ్యాయుల డిమాండ్లు నెరవేర్చాలంటూ జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. 12వ పిఆర్‌సి, మధ్యంతర భృతి, కారుణ్య నియామకాలు, సిపిఎస్ రద్దు, మెమో 57 అమలు, పెండింగ్ బకాయిల చెల్లింపులు తదితర విషయాలపై జరిగిన ఈ ధర్నాలో ఫ్యాప్టో చైర్మన్ బోయిన చిన్నారావు, కో చైర్మన్ ఎబిహెచ్ శాస్త్రి, ప్రధాన కార్యదర్శి వై.సుధాకర్ రావు, కోశాధికారి కెఎస్ఎస్ సాయి ప్రసాద్, డిప్యూటీ సెక్రటరీ జనరల్స్ గొంది చిన్నబ్బాయి, ఆచంట రవి, ఎస్ దుర్గాప్రసాద్, వై.జానకి రామ్ నాయుడు మాట్లాడారు. ఉపాధ్యాయులకు బోధనేతర కార్యక్రమాల నుంచి విముక్తి కలిగించాలని కోరారు. నూతనంగా అప్‌గ్రేడ్ అయిన ఉపాధ్యాయులకు తక్షణమే జీతాలు చెల్లించాలన్నారు. హై స్కూల్ ప్లస్‌లో వెంటనే ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టాలని, పంచాయతీరాజ్ యాజమాన్యంలో పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాలు తక్షణమే చేపట్టాలని, కలెక్టర్ స్కూల్ ద్వారా పోస్టింగులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న సిపిఎం నేతలు, సాగుదారులు

డి పట్టా భూములను ఆన్‌లైన్ చేయండి

ప్రజాశక్తి-యస్.రాయవరం: మండలంలో పెద్ద గుమ్ములూరు శివారి నీలాద్రిపురం, సీతారాంపురం డి పట్టా సాగుదారుల భూములను ఆన్లైన్ చేయాలని తహశీల్దార్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించినట్టు సిపిఎం మండల కార్యదర్శి ఎం సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, గత 2003, 2005 సంవత్సరాలలో అప్పటి మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి పేదలను గుర్తించి ఎస్సీ బీసీ, ఓసి ఎవరైతే నిరుపేదలు ఉన్నారో పేదలందరికీ కూడా ఎకరా నుంచి రెండు ఎకరాల వరకు డి పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఆ భూములు ఆన్లైన్ చేయకపోవడంతో అనేక సంక్షేమ పథకాలకి దూరం అవ్వడం జరిగిందన్నారు. ఇప్పుడున్న ప్రభుత్వం చర్యలు తీసుకొని వెంటనే ఆన్లైన్ చేయాలని కోరారు. డిటిక్ సమస్యలతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాస్కర్, అప్పన్న, చక్రమ్మ, చిన్నమ్మ, అప్పలనరస, హుస్సేన్ రజాక్ పాల్గొన్నారు.

పరీక్షలు చేస్తున్న వైద్యాధికారి

విద్యార్థులకు కంటి పరీక్షలు

ప్రజాశక్తి -కోటవురట్ల: మండలంలో కొడవటిపూడి గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాల వద్ద సిఫా సంస్థ ఆధ్వర్యంలో విశాఖ ఐ కేర్ సంస్థ వారు విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు, డాక్టర్ శశి ప్రభ నేతృత్వంలో జరిగిన ఈ పరీక్షల్లో ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్కూల్ కమిటీ చైర్మన్ ఎలమంచిలి శ్రీను, ప్రధానోపాధ్యాయులు ప్రతాప్ కుమార్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కార్యదర్శి, సర్పంచ్

జి.కొత్తపల్లిలో గ్రామసభ

ప్రజాశక్తి -చీడికాడ: మండలంలోని జి కొత్తపల్లి గ్రామ పంచాయతీలో శనివారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి గోపి, గ్రామ సర్పంచ్ సూర్యనారాయణ మాట్లాడుతూ, గ్రామంలో ఉన్న అన్నీ ఇల్లు లు సర్వే చేసి యాజమాన్య హక్కు పత్రాలు జరీ చేస్తామని తెలియజేశారు.

అదనపు లోడు క్రమబద్ధీకరణ గడువు పెంపు

ప్రజాశక్తి-సీతమ్మధార : అదనపు లోడు క్రమబద్ధీకరణకు గడువును డిసెంబర్ 31వ తేదీ వరకు పొడిగించినట్లు ఎపిఇపిడిసిఎల్ సిఎండి పృథ్వీతేజ్ ఇమ్మడి ఒక ప్రకటనలో తెలిపారు. గడువులోగా అదనపు లోడును క్రమబద్ధీకరించుకొనే వినియోగదారులకు ఫీజులో 50 శాతం రాయితీ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది మార్చి ఒకటి నుంచి జూన్ 30వ తేదీ వరకు క్రమబద్ధీకరణకు అవకాశం కల్పించామని, వినియోగదారుల విజ్ఞప్తుల మేరకు గడువును ఈ ఏడాది చివరి వరకు పొడిగిస్తూ మరో మారు వెసులుబాటు కల్పిస్తున్నట్లు వివరించారు. వినియోగిస్తున్న అదనపు విద్యుత్ లోడును స్వచ్ఛందంగా క్రమబద్ధీకరించుకొని రాయితీని పొందే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గృహ వినియోగదారులను కోరారు. అదనపు లోడు క్రమబద్ధీకరణ ఉపయోగాలు, తదితర అంశాలపై అవగాహన కల్పించేందుకు ప్రచారం చేయాలని అధికారులకు సూచించారు.

ఫ్లోరైడ్ ప్రభావిత గ్రామాల్లో ..

మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి-రోలుగుంట: ఫ్లోరైడ్ ప్రభావిత గ్రామాల్లో ఎన్టీఆర్ సుజల స్రవంతి మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కె.గోవిందరావు డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ, ప్రధానంగా నల్లరాయి క్వారీ ప్రభావిత గ్రామాలైన రోలుగుంట, నిండుగొండ, నాయుడుపాలెం, అంట్లపాలెం, ఎన్.కొత్తూరు, కిలపర్తిపాలెం, మునిపల్లి, గొల్లపేట తదితర గ్రామాల్లో ఫ్లోరైడ్ అధిక శాతం ఉన్నట్లు విశాఖ డెయిరీ వైద్యాధికారులు గుర్తించిందన్నారు. ప్రజలకు శుద్ధ నీరు అందించేందుకు 3కోట్ల 50లక్షలతో భారీ ప్రాజెక్టు జానకిరాంపురం వరహానది నుండి భారీ బావులు తవ్వి పైపులైన్ ద్వారా రోలుగుంట వాటర్ ట్యాంక్‌కు రోజుకు లక్షన్నర లీటర్లు సరఫరా చేస్తామని, 10వేల జనాభాకు ఉపయోగపమని చెప్పి 2007లో నిర్మాణం చేసిన పైపులు తుప్పు పట్టి పోవడంతో లీకేజీలు ఏర్పడ్డాయన్నారు. 2023-2024 సంవత్సరంలో నల్లరాయి క్వారీ పర్యావరణ అనుమతులకు రోలుగుంట, నిండుగొండ, కొవ్వూరు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారని తెలిపారు. ఈ గ్రామసభల్లో నల్లరాయి క్వారీలతో మంచినీరు కలుషితం అవుతుందని ప్రజలు తిరస్కరించారన్నారు. ఇప్పటికైనా మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఈరెల్లి చిరంజీవి, సిపిఎం నాయకులు వాసు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గోవిందరావు

క్వారీని మూసివేయాలి

దళిత రైతుల అర్ధనగ్న ప్రదర్శన

ప్రదర్శన చేపడుతున్న దళితులు

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్: మాకవరపాలెం మండలం జి.కోడూరులో క్వారీని మూసివేయాలంటూ 11 రోజులుగా నిరసన దీక్ష చేస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోలేదని దళిత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికార పార్టీ నాయకులు, ప్రభుత్వ అధికారులు స్పందించకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఏఐ బీఎస్పీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొట్టా నాగరాజు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ముందు అర్ధనగ్న ప్రదర్శన చేపట్టారు. అధికారుల నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ నిర్వహించిన ఈ ప్రదర్శనలో, రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. 11 రోజులుగా ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరాహార దీక్ష చేస్తున్నా అధికారులు పట్టించుకోలేదని, వారు కేవలం ధనవంతులు మైనింగ్ మాఫియా కోసం మాత్రమే పని చేస్తున్నారని విమర్శించారు. మైనింగ్ మాఫియాకు ఇచ్చిన అనుమతులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు స్పందించ కుంటే రాబోయే రెండు మూడు రోజుల్లో నర్సీపట్నంను స్తంభింపజేస్తామని హెచ్చరించారు.

దీక్షకు కాంగ్రెస్ మద్దతు

నర్సీపట్నం టౌన్: మాకవరపాలెం మండలం జి.కోడూరులో సర్వే నెంబర్ 332లో ఉన్న క్వారీ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గత 11 రోజులుగా దళిత రైతులు నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం వద్ద నిరాహార దీక్ష చేపడుతున్నారు. ఈ దీక్షకు అనకాపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు రాహుల్, యలమంచిలి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ అనంత్ శనివారం సందర్శించి, కాంగ్రెస్ పార్టీ తరపున పూర్తి మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ క్వారీ కారణంగా దళిత రైతుల భూములు పాడవుతున్నాయని, వారి జీవనాధారం కోల్పోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. 11 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్నా, ప్రభుత్వం, అధికారులు బాధ్యతా రహితంగా వ్యవహరిస్తున్నారని, ఇది రాజ్యాంగ హక్కుల ధిక్కారమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ నాయకులు మట్ల చంటిబాబు, సిపిఎం నాయకులు చిరంజీవి, బాధిత రైతు నాయకులు అప్పారావు, లావరాజు పెంటయ్య మారేష్ పాల్గొన్నారు.

యువతకు ఉపాధి కల్పన

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : రాష్ట్ర యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని, ఈ ప్రక్రియలో ఉపాధి కల్పనకు దోహదపడే సంస్థలకు, వ్యవస్థలకు ప్రభుత్వపరంగా సంపూర్ణ సహకారం అందిస్తామని ప్రభుత్వ విప్, విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు గణబాబు అన్నారు. శనివారం సాయంత్రం బీచ్ రోడ్ లోని అంబికా గ్రీన్ హోటల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యువతకు ఉపయుక్తంగా నిలిచే నాలుగు శాఖలను ఆయన ప్రారంభించారు. వీటికి సంబంధించిన లోగో, పోస్టర్లను ఆవిష్కరించారు. యువతకు విద్య, ఉపాధిని అందించే విధంగా కృషి చేస్తున్న యాజమాన్యాన్ని అభినందించారు. యువతకు నాణ్యమైన విద్యతోపాటు మెరుగైన ఉపాధి అవకాశాలను అందించే దిశగా కృషి చేస్తామని క్రూజ్ కాలినరీ అకాడమీ వ్యవస్థాపకులు టేకి ప్రభాకర్, అదిబ రూహి సయ్యద్‌లు తెలిపారు. దీనిలో భాగంగా తమ సంస్థ సీసీప ఆధ్వర్యంలో మేనేజ్మెంట్ విద్య అందించడం, గల్ఫ్‌లో ఉద్యోగాలు కల్పించే ఏజెన్సీ ప్రారంభోత్సవం, నౌకల్లో ఉద్యోగాలు అందించే విధంగా ఓషన్ రిక్రూట్ రిక్రూట్మెంట్ జరిపే నాలుగు విభాగాలను లాంఛనంగా ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. సంస్థ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ నాజియా, ప్రిన్సిపాల్ బి.ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.